

స్వరాజ్యమే నా జన్మ హక్కు.. దాన్ని నేను సాధించి తీరుతాను

- బాల గంగధార తిలక్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.


మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 102 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (10-07-2022) పేజీలు : 12

## వైసీపీ ప్లీనరీ... సర్కస్ కంపెనీని తలపించింది

- అధికార దుర్వినియోగానికి పరాకాష్టలా ప్లీనరీ సాగింది
- ఆద్యంతం పరనిందకే నాయకులు పరిమితమయ్యారు.
- ముఖ్యమంత్రి అసహనం... అభద్రతాభావంతో మాట్లాడుతున్నారు.
- గడప గడపకు కార్యక్రమం విజయవంతం చేయాలని బతిమలాడుకుంటున్నారు.
- రైతుల్ని అంతగా ఆదుకుంటే 3 వేల మంది ఆత్మహత్య ఎందుకు చేసుకున్నారు?
- వైసీపీ పాలనలో సంక్షేమం గోబెల్స్ ప్రచారానికే పరిమితం
- దమ్ముంటే ఎన్నికలకు వెళ్దాం రండి.
- నేడు విజయవాడలో రెండో విడత జనవాణి - జనసేన భరోసా
- జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్



**విజయవాడ, (జనస్వరం) :** వైసీపీ రెండు రోజుల ప్లీనరీ సర్కస్ కంపెనీ వ్యవహారాన్ని తలపించేలా సాగిందని జనసేన పార్టీ రాజకీయ

మిగతా 4లో..

## నిమ్మళపాడు మైనింగ్ నుండి అరుకును కాపాడండి జనసేన నాయకులు



**అరకు (జనస్వరం) :** నిమ్మళపాడు మైనింగ్ నుండి అరకును కాపాడాలని అనంతగిరి జనసేన బృందం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షులు చిట్టం మురళి మాట్లాడుతూ పచ్చని ప్రాంతమైన నిమ్మలపాడులో మైనింగ్ మాఫియా పచ్చదనాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నార న్నారు. కనీసం పర్యావరణ అనుమతులు లేవు, పీసా గ్రామ సభ జరగలేదన్నారు. ఈ ప్రభుత్వం గిరిజనుల మీద లేని ప్రేమ మైనింగ్ విషయాల్లో ఉనదని, అక్రమంగా తీసుకు పోవుచున్నది

మిగతా 4లో..

# “జనవాణి - జనసేన భరోసా”కు భారీ స్పందన

- పవన్ కళ్యాణ్ చెంతకు వెల్లువెత్తిన సమస్యలు
- సమస్యలు చెప్పుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు,
- ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలు
- పాలకుల నిర్లక్ష్యంతో ఎదురవుతున్న సమస్యలు
- అధికార పార్టీ దాష్టీకాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు
- టిడ్కో గృహాలు కేటాయించలేదంటూ పదుల సంఖ్యలో అర్జీలు
- విద్యార్థులు, ఉద్యోగుల సమస్యలపైనా వినతులు,
- పంట నష్టాలను, పాలకుల నిర్లక్ష్యంపై అన్నదాతల మండిపాటు
- వ్యవసాయ, రెవెన్యూ, విద్య, మున్సిపల్ శాఖల సమస్యలపై ఎక్కువ అర్జీలు
- గ్రామాల్లో గతుకుల రహదారులపై విన్నపాలు
- సమస్యలు చెప్పుకొనేందుకు భారీ క్యూ లైన్లు
- 427 మంది నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన పవన్ కళ్యాణ్
- జనవాణి వేదికపై కౌలు రైతు బిడ్డలకి రూ.లక్ష ఆర్థిక సాయం



**విజయవాడ, (జనస్వరం) :** బీసీల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం గాలికి వదిలేసింది... ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయి... మైనారిటీలను నిర్లక్ష్యం చేస్తున్నారు... మాకు ఫీజురీ ఎంటర్ మెంట్ రావడం లేదు... కాపు కార్పోరేషన్ నుంచి విదేశీ విద్యోన్నతి పథకాన్ని నిలిపి వేశారు... సంచార జాతులమైన మా పై దాడులు చేస్తున్నారు... అయినా పోలీసులు, పట్టించు కోవడం లేదు. జనవాణి... జనసేన భరోసా కార్య క్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, బాధిత ప్రజలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దగ్గర తమ సమస్యలు విన్నవించుకున్నారు. దివ్యాంగులను ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు... కిడ్నీ వ్యాధి గ్రస్తుల్ని ముప్పుతిప్పలు పెడుతోంది... ఫించన్లు ఎత్తేసింది... డయాలసిస్ కేంద్రాలు అందుబాటులో లేవు... రోగం వస్త సీఎం రిలీఫ్ ఫండ్ కోసం కాళ్లరిగేలా తిప్పుకుంటున్నారు... ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నా పాలకులకు కనికరం కలగడం లేదు... అని బాధితులు చెబుతుంటే పవన్ కళ్యాణ్ చలించి పోయారు. విజయవాడ మాకినేని బసవ పున్నయ్య ఆడిటోరియంలో ఆదివారం జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్వహించిన జనవాణి - జనసేన భరోసా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఏళ్ల తరబడి తిష్ట వేసిన ఎన్నో సమస్యలు, పాలకుల నిర్లక్ష్యానికి ముందుకు కదలని సమస్యలు పవన్ కళ్యాణ్‌కి చెప్పుకుంటే ఖచ్చితంగా పరిష్కారం లభిస్తుందన్న నమ్మకంతో వివిధ వర్గాల ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంకు క్యూ కట్టారు. ఒక దశలో సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన బాధితులతో కిలోమీటర్ల మేర క్యూలైన్లు దర్శనమిచ్చాయి. జనవాణి - జనసేన భరోసా కార్యక్రమాన్ని అనుకున్న సమయం కంటే రెండు గంటల పాటు పొడిగించినప్పటికి సమస్యలతో వచ్చే వారి క్యూ లైన్లు పెరుగుతూనే ఉన్నాయి. ఉదయం పదిన్నర నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏకదాటిగా ప్రజా సమస్యలు విన్న పవన్ కళ్యాణ్‌కి 427 అర్జీలు వచ్చాయి.

**ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి భరోసా**

కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలతోపాటు ఇతర జిల్లాల అన్నదాతలు ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న ఇబ్బందులు వివరించేందుకు జనవాణి - జనసేన భరోసా కార్యక్రమానికి తరలివచ్చారు. పంట తగులబడిపోతే ఈ-క్రాప్ వర్తిందదన్నారని ఓ మహిళా రైతు వాపోగా, మొన్నీ మధ్య ముఖ్యమంత్రి ఆర్భాటంగా

మిగతా 4లో..

## సిప్లాన్ ఫ్యాక్టరీ మూయించాలి

### సంతకాల సేకరణ చేపట్టిన రాప్తాడు జనసైనికులు



**రాప్తాడు (జనస్వరం) :** రాచనపల్లి గ్రామంలో ఉన్న సిప్లాన్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రాచనపల్లి గ్రామ ప్రజలతో సంతకాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా మాకు ఆ ఫ్యాక్టరీ వద్దని, దాని వల్ల మా గ్రామం, చుట్టూ పక్క ఉన్న గ్రామాల ప్రజలు నాశనం అవుతున్నారని స్థానిక ప్రజలన్నారు. అలాగే భూగర్భ జలాలు కలుషితమై పంట లు పండడం లేదని వారి ఆవేదనను వ్యక్తం చేశారు. గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని,

మిగతా 4లో..


## నవరత్నాలపై నవసందేహాలు ప్రభుత్వం స్పందించాలి

- సంక్షేమ పథకాలకు జనసేన వ్యతిరేకం కాదు.
- ప్రతి పేద కుటుంబానికి రూ.పది లక్షల విలువైన సహాయం అందజేస్తామని పవన్ కళ్యాణ్ చెప్పారు
- జనసేన పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు



**అమరావతి, (జనస్వరం) :** ప్రజలపై మోయలేని భారం వేస్తూ వసూలు చేస్తున్న పన్నుల రూపంలో వచ్చే ఆదాయాన్ని దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం... నవరత్న పథకాల అమలుపై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లేవనెత్తిన నవ సందేహాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉన్నదని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. జనసేన కేంద్ర కార్యాలయంలో కృష్ణా, చిత్తూరు, తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన పార్టీ శ్రేణులతో నాగబాబు సమావేశం అయ్యారు. వైసీపీ ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న తీరును,

మిగతా 4లో..



WWW.JANASWARAM.COM
జనస్వరం

# వైసీపీ - ఇసుకతో దొంగాట




**కాదేది కవితకి అనార్హం – శ్రీ శ్రీ**
**కాదేది ధ్వంసానికి అనర్హం, ఇది విధ్వంసం – బుద్ధి వచ్చిన సగటు ఆంధ్రుడు.**

గొంతుని తడిపే నీరు ఏరులా పారుతుంటే, అప్పుడే పుట్టిన పసి బిడ్డలా మెత్తని ముద్దులాడే ఇసుక తేలాడుతుంటుంది. ఎండ తగలగానే బోసి నవ్వులు నవ్వుతూ బంగారు తల్లిలా మెరుస్తూ ఎంతో మంది ఇళ్ల కళని నెరవేరుస్తుంది ఆ ఇసుక. ఎంతో మందికి జీవనో పాధి కలిపించి, ఆ ఇంటిల్ల పాది ఆకలి తీరుస్తుంది అదే ఇసుక. అలాంటి ఇసుకతో ఆటలా? ఆ ఇసుకని అడ్డం పెట్టుకొని చేయకూడని నేరాలు అన్ని చేస్తారా?

గత టీడీపీ ప్రభుత్వంలో హనుమంతుడు లంకని మొత్తం తగలబెట్టి, సీత దేవి ఉంటున్న అశోక వనాన్ని మాత్రం వదిలేసినట్టు.. అధికార మదంతో అడ్డు అదుపు లేకుండా దోచేయాల్సిందంతా దోచేసుకున్నారు టీడీపీ పార్టీ నేతలు. ఎన్జీటీ – నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వారు కూడా రాష్ట్రంలో జరిగిన అక్రమాలు గుర్తించి 100 కోట్ల జరిమానా కూడా విధించింది. ఇప్పటికైనా అర్థం అయ్యుంటుంది టీడీపీ చేసిన అక్రమ ఇసుక మీద దోచిన సంపాదన. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అయితే, మాయలోకంలో మాయ చేసినట్టు… తీస్కుంటున్న నిర్ణయాలు నవ్విస్తుంటే, ఆ నిర్ణయాల వల్ల జరిగిన నష్టం శోక సంద్రంలో ముంచేస్తుంది. గద్దె ఎక్కడం లేటు ఇసుక తరలింపు ఆపేసింది ప్రభుత్వం. అసలే అమరావతిని అయోమయంలో పడేసి కూలీల జీవితాలని చిన్నాభిన్నం చేసేస్తే, ఇపుడెలారా భగవంతుడా అని ఆలోచించే సమయం ఇవ్వకుండానే మరింత క్షోభకి గురిచేసింది ఈ ప్రభుత్వం. భవన నిర్మాణ కార్మికులకి ఎన్ని దారులు ఉన్నా, పనిచేయడానికి ముడి సరుకు లేకపోతే ఎలా! ఇసుక లేక పనులు లేవు. కానీ ఇళ్ళు గడవాలి. పొట్టలో పేగులు అరిచే ఆర్తనాదాలు కన్నా సొంత ఇంటి మనుషుల పస్తుల కన్నీళ్లే ఇంకా బాధ పెడ్తుంది. ఏ కూలి వాడి ఇంట్లో చూసినా ఆకలి కేకలే. ఏ గడప తొక్కిన చావు కన్నీళ్లే దర్శనమిచ్చాయి. ఈ ఆకలి కేకలు చావుల అవతారం ఎత్తింది. ఆంధ్ర రాష్ట్రంలో కాటి కాపరులకి వాళ్ళ పని ఒత్తిడి పెంచింది ఈ ఇసుక కొరత. ఈ ఇబ్బందులు ఎన్నాళ్లు భరించాలో తెలియక, వలస బాట పట్టారు కూలీలు. తెలియని ఊరులో ఉంటూ, సొంత బాష మాట్లాడలేని ప్రజల మధ్యలో, ఆలు గడ్డల 4 మెతుకుల కోసం వాళ్ళు పడిన బాధ వర్ణనాతీతం. వలస పోయాక ఇల్లు వాకిలి ఉండదు, నచ్చిన మన ఊరి నలుగురు మనుషులు ఉండరు. చీకటి పడ్డాక అరుగు మీద కబుర్లు అసలే ఉండవు. ఎలా ఉన్నావు రా? అని పలకరించే నాధుడే కరువైయ్యాడు. ఎంత పేద కార్మికుడైనా వాడి ఊరికి మాత్రం రారాజే. కానీ వలస వెళితే మాత్రం పశువు కన్నా హీనంగా బతకతప్పలేదు. ఇంత ఘోర దుస్థితి తీస్కోచింది ఈ ప్రభుత్వ నిర్ణయం. ఎన్ని నెలలు గడుస్తున్నా ఈ తిప్పలు తప్పలేదు. ఇసుక కొరతకు అంతం లేకుండాపోయింది. కార్మికులు రోడ్లపైకి వచ్చి ఎన్ని కేకలు వేస్తున్నా, ఏసి లో ఉండే నాయకుడికి ఎం వినపడ్తుందిలే. కనీసం చీమ కుట్టినట్టు కూడా అనిపించలేదు ప్రజలు గెలిపించిన ప్రజా ప్రతినిధులకి. వీళ్ళు మనల్ని ఉద్దరించేవారు. మన కర్మ.

కానీ ఈ కేకలు, ఆర్తనాదాలు వినాల్సిన వాళ్ళకి బాగా వినపడ్డాయి. రాష్ట్రంలో ఎవరు ప్రశ్నిస్తే పనులు అవుతాయో వాళ్ళకే నేరుగా విన్పడింది. బాధని మింగుకొని, గుండెని రాయ చేసుకొని, జరుగుతున్న శ్రామిక కష్ట దహనాన్ని బరువెక్కిన గుండెతో మొత్తాన్ని చూస్తున్నాడు పేదల నాయకుడు జనసేనాని. బూతల్లికి ఉన్న సహనం మరియు ఓపిక జనసేనానిది. ఈ గోరాలని తాళలేక సహనం ఓపిక రెండు నశించాయి. ఆకలి కేకలు, ఆత్మహత్యలు, వలసలు అన్నిటినీ తన దేహానికి పడిన కష్టాలుగా భావించి, ప్రభుత్వ నాయకులకి పీఠాలు కృంగదీయడానికి సిద్దమయ్యాడు జనసేనాని. %చీశీజ% 3, 2019 న సాగర తీరాన విశాఖలో లాంగ్ మార్చ్ కి పిలుపు నిచ్చారు. అందరూ అంకునట్టే ఆయన అభిమానులు, కార్యకర్తలు తండోపతండాలుగా వస్తారని భావించారు. కానీ అందుకు బిన్నంగా, ఎవ్వరు ఊహించని విధంగా… భవన నిర్మాణ కార్యకర్తలు లక్షలాదిగా తరలి వచ్చారు. ఇతర పార్టీ సభలకి జన సమీకరణ కోసం మద్యం, డబ్బు పంచుతారు. కానీ ఈసారి దానికి భిన్నంగా, బాధ, ఆవేదన, కోపాలని గుండెలో నింపుకొని ఒక ఉప్పెనలా కదిలొచ్చారు. భవన నిర్మాణ కార్మికులు. కనుచూపు మేర ఎటు చూసినా జన సంద్రోహమే. బహుశా దేనినే ఆవేదన సంద్రోహమ్ అంటారేమో. చితికిపోయిన జీవితాలకి అండగా ప్రజానాయకుడు జనసేనాని ఒక వైపు, ఓట్లు వేసి గెలిపించిన శత్రువు మరో వైపు. ఈ మధ్యలో జనసేనాని ధృడనిశ్చయంగా ఇస్తున్న భరోసా భవన నిర్మాణ కార్మికుల ఆశాజ్యోతిగా నిలిచింది. నిప్పుల కొలిమిలో ఆహుతి అవుతున్న జీవితాలకి, జనసేనాని భరోసా ఆ జీవితాలకి హాయినిచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొస్తుందని అనుకుంటే పొరపాటే. ఉచితంగా అందుబాటులో ఉండాల్సిన ఇసుకని ఆపేసి, కృత్రిమ కొరత సృష్టించి, ప్రజలకి ఇసుకని దూరం చేశారు. కృత్రిమ కొరత వలన చాలా మంది క్వారీలో పిక్క నుండి దొరికే ఎం సాండ్/ రోబస్ట్ సాండ్ని వాడడం మొదలు పెట్టారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి బాగా నేర్పరి తనం ఉన్న పని ప్రతీ దాంట్లో కమిషన్లు దోచేయడం. ఇప్పుడు క్వారీ వాళ్ళతో బేరాలు ఆడేసుకొని, టిడీపీ హయాంలో ఎక్కడా తీసిపోని విధంగా దొరికినంత దోచేశారు ప్రస్తుత అధికార పార్టీ నేతలు. ఎం మిగిల్చింది ఈ ఇసుక కొరత? కార్మికుల ఇళ్లల్లో చావులు, మట్టిలో కలిసిన భౌతిక దేహాలు, స్వర్గానికి చేరిన ఆత్మలు, రొచ్చు రాజకీయ నాయకుల కూర్చుకున్న ఆస్తులు తప్ప? సిగ్గుకి ఉండాల్సిన కాస్త మొల తాడుని కూడా విప్పేసారు.

అధికార పార్టీ వారు ప్రజలందరికీ ఇసుక అందుబాటులో ఉంచాలని "ఇసుక వారోత్సవాలు" అని మొదలుపెట్టారు. కృత్రిమ కొరత సృష్టించింది వీళ్ళే, ప్రజలకి ఇసుకని దూరం చేసింది వీళ్ళే, ఇప్పుడు కూడా "ఇసుక వారోత్సవాలు" పేరుతో వీళ్ళే ఏదో ప్రజలకి అందిస్తున్నట్టు సువర్ణ గీతాలు ఆలపిస్తునారు. ఆ ఇసుక కోసం యార్డులు, రీచ్లు, ఆన్లైన్ చలానా అంటూ ప్రజలని గందరగోళంలో పడేసి, ప్రజల శక్తిని, సమయాన్ని ఫ్రూటీ జ్యూస్లో స్ట్రా పెట్టి పీల్చినట్టు పీల్చేసింది ఈ ప్రభుత్వం.

## ఎడిటోరియల్

ప్రభుత్వ నిర్ణయాలు తప్పుల మీద తప్పులు చేస్తూ,ఆ తప్పుని కప్పిపుచ్చడానికి మరో తప్పు చేస్తూ, వైసీపీకి ఓట్ వేసి తప్పు చేశామన్న స్థితికి ప్రజలని దిగజార్చింది అధికార ప్రభుత్వం. నెలలో రోజులు 1 నుండి 30 వరకు పరుగులు పెడ్తున్నాయి, సంవత్సరంలో ఋతువులు నేను ముందంటే నేను ముందు అంటూ పోటీ పడుతున్నాయి. ఎన్ని సంవత్సరాలు గడిచినా ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి చలనం లేదు. జనసేనాని దయతో కొంతయినా ఉపశమనం దొరికింది.

ఎం చేసాడు జనసేనాని? ఒక్క లాంగ్ మార్చ్ తో..

- కార్మికుల ఆకలి కేకలకి ముగింపు పలికాడు
- చావు ఒక్కటే మార్గం అని కృంగిపోయిన కార్మికులకి ఒక బంగారు బాట వేసి చూపించాడు
- వ్యాపారాలు కోల్పోయిన వ్యాపారస్తులకి తిరిగి గుండెల నిండా భరోసా నింపాడు
- పుస్తెలు తాకట్టు పెట్టి జీవనం సాగిస్తున్న అక్క చెల్లమ్మలకి తిరిగి చిరునవ్వులు పంచాడు
- పనులు లేక, ఇళ్ళు గడవక, స్కూల్ కి దూరమైన పిల్లలకు మళ్ళీ స్కూల్ బ్యాగ్ తగిలించాడు
- వలసలుపోయిన తోటి ఆంధ్రులకి, తిరుగు ప్రయాణానికి చేయి అందించాడు

ఇలా ఇంకెన్నో.. చూడనవి ఇంకెన్నో%ూ% వినలేనివి మరెన్నో.

బుద్ధి తెచ్చుకున్న ప్రజలు ఈసారైనా సమాజంలో జరిగిన అన్యాయాలకు వెన్నుముక్కలా నిలబడిన జనసేనానికి అండగా నిలుస్తారో? లేదా మందు డబ్బుకి అమ్ముడుపోయి మళ్ళీ ఆ కష్టాన్ని మరో 5 ఏండ్లు మోస్తారో వేచి చూడాలి.

#Written By
ట్విట్టర్ ఐడి : @TeamV_2021

# యూనివర్శిటీల కాంట్రాక్టు అధ్యాపకులను నమ్మించి మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం

- అధికారంలోకి వస్తే పర్మనెంట్ చేస్తామని, కుదరకపోతే మినిమం టైమ్ స్కేల్ జీతాలు ఇస్తామన్న జగన్ మాట తప్పి మడమ తిప్పారు
- ఎన్నో ఆశలతో ఉన్న సుమారు 2వేల పైచిలుకు కాంట్రాక్టు అధ్యాపకుల కుటుంబాలను జీవో 110తో అంధకారంలోకి నెట్టారు
- కనీస వేతనం రూ.58వేలు ఇచ్చి ఇతర ప్రయోజనాలు కల్పించాల్సి ఉండగా కేవలం రూ.35వేలకు పరిమితం చేసారు
- తెలంగాణలో ఉన్న వర్సిటీలలో పని చేసే కాంట్రాక్టు అధ్యాపకులకు రూ.80వేలకు పైగా జీతం ఉంది, కానీ ఇక్కడ సగం ప్రయోజనం కూడా లేకుండా వైసీపీ ప్రభుత్వం జీవో ఇచ్చింది
- తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో దిక్కుమాలిన పరిస్థితులు ఉన్నాయని ఇటీవల అక్కడి మంత్రి కేటీఆర్ చేసిన ఎద్దేవాకు ప్రత్యక్ష నిదర్శనం ఈ జీవో 110
- ఇక్కడ అరకొర జీతాలు పెంచి యూజీసీ ప్రమాణాలు అందుకునే పరిశోధనలు సాగాలంటే ఎలా?
- పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితేనే వర్శిటీలలో విద్యాప్రమాణాలు మెరుగవుతాయి
- పవనన్న ప్రభుత్వంలో యూనివర్శిటీలలో కోర్సులు, విద్యార్థుల సంఖ్య, సెక్షన్లు పెంచి కాంట్రాక్టు అధ్యాపకులకు న్యాయం చేస్తూ నూతన నియామకాలు చేపడతారు
- పవనన్న ప్రజాబాటలో కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా ప్రతిరోజూ జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 52 వ రోజున 39వ డివిజన్ లో ప్రారంభమైంది. ఈ డివిజన్లలో పార్టీ కార్యకర్తలు కేతంరెడ్డికి ఘన స్వాగతం పలికారు. మూలపేట అలంకార్ సెంటర్ లోని పలు వీధుల్లో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి కుటుంబాన్ని పలుకరించిన కేతంరెడ్డి ప్రజాసమస్యలను అధ్యయనం చేసి ఆ సమస్యల పరిష్కారం దిశగా తమ వంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్గించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 51 రోజుల పాటు 3,4,5 డివిజన్లలో ప్రతి ఇంటికి చేరిన పవనన్న ప్రజాబాట 52వ రోజున 39వ డివిజన్లో మొదలు పెట్టామన్నారు. వైసీపీ ప్రభుత్వంపై ఎంత వ్యతిరేకత ఉందనేది ప్రజల నుండి తమకు లభిస్తున్న అపూర్వ స్పందనే నిదర్శనమన్నారు. నిన్నటి రోజున యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల జీతాల పెరుగుదలపై వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఆర్టీ 110పై ఈ సందర్భంగా కేతంరెడ్డి స్పందించారు. ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీలలో పనిచేసే సుమారు 2వేల మంది పైచిలుకు కాంట్రాక్టు అధ్యాపకుల జీతాల సమస్య దశాబ్దకాలానికి పైగా ఉందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఊరూరా పాదయాత్ర చేసిన జగన్ మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే వర్శిటీలలో పని చేసే కాంట్రాక్టు అధ్యాపకులందరినీ పర్మనెంట్ చేస్తామని, కుదరపోతే మినిమం టైమ్ స్కేల్ (రెగ్యులర్‌తో సమానంగా కనీస వేతనం) ఇస్తామని ప్రతి జిల్లాలో మాటలను చెప్పి ఓట్లు వేయించుకున్నారన్నారు. కానీ ఇప్పుడు ఆచరణలో మాత్రం కనీస వేతనాలు ఇవ్వకుండా అధ్యాపకుల కుటుంబాలను అంధకారంలోకి నెట్టారని అన్నారు. యూజీసీ ప్రకారం కనీసం వేతనం 58వేల రూపాయలకు తోడు ఇతర ప్రయోజనాలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 35వేల రూపాయలను మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం దారుణమన్నారు. తెలంగాణాలో ఇదే తరహాలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు 80వేల రూపాయలకు పైగా జీతం పొందుతున్నారని, సగౌరవంగా అక్కడి వర్శిటీలలో అనేక బాధ్యతలు నిర్వహిస్తున్నారని, పరిశోధనల్లో పురోగతి చూపిస్తున్నారని కానీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ప్రభుత్వాలు వీరి చేత వెట్టి చాకిరీ చేయించుకుంటూ తెలంగాణలోని సగం ప్రయోజనాలు కూడా అందించట్లేదని దుయ్యబట్టారు. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో దిక్కుమాలిన పరిస్థితులు ఉన్నాయని ఇటీవల అక్కడి మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేసారని, ఇప్పుడు ఈ జీవో 110 ఆయన చేసిన వ్యాఖ్యలకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు. జీవో 110 ద్వారా 35వేల రూపాయల జీతం పెట్టారని, ఈ అరకొర జీతంతో అధ్యాపకుల ప్రమాణాలు ఎలా మెరుగవుతాయన్నారు. యూజీసీ ప్రామాణికం ఉన్న జర్నల్లలో పరిశోధనా పత్రాలు ఈ జీతాలతో ఎలా వేయగలరని, పరిశోధనల్లో పురోగతి ఎలా వస్తుందని ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి మోసం చేసే వారికి అధికారం ఇస్తే పరిస్థితులు ఇలానే ఉంటాయని, కనుక కాంట్రాక్టు అధ్యాపకులందరూ ఈసారి ఎన్నికలు ఎప్పుడు జరిగినా పవన్ కళ్యాణ్‌ని ఆశీర్వదించాలని కోరారు. గతంలో పవన్ కళ్యాణ్‌ని పలువురు కాంట్రాక్టు అధ్యాపకులు కలిసినప్పుడు తప్పక న్యాయం చేస్తామని మాట ఇచ్చారని, గత ఎన్నికల మేనిఫెస్టోలో సైతం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ ఇచ్చి ఇతర బాధ్యతలు అప్పజెప్పుతాం అని పొందుపరిచారని, కావాలంటే తమ మ్యానిఫెస్టోని ఎవరైనా పరిశీలించుకోవచ్చున్నారు. ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ అధికారంలోకి వస్తే కాంట్రాక్టు ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనాలు కల్గించాలని, ఎలా పర్మనంట్ చేయాలనే ప్రణాళికలు రూపొందిస్తున్నారని కేతంరెడ్డి తెలిపారు. పవనన్న ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్శిటీలలో విద్యా ప్రమాణాలు పెంచుతారని, వర్శిటీలలో కోర్సులను, విద్యార్థుల సంఖ్యను, కోర్సుల సెక్షన్ల సంఖ్యను పెంచి ప్రతి ఒక్క కాంట్రాక్టు అధ్యాపకునికి న్యాయం చేసి నూతన నియామకాలను సైతం చేపడతారని కేతంరెడ్డి తెలిపారు. ప్రజలందరూ పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తమ ఆశీస్సులు అందిస్తున్నారని, ఈసారి ఎన్నికలు ఎప్పుడు జరిగినా పవనన్నకి అండగా నిలవాలని కేతంరెడ్డి వినోద్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం కోసం జనసేన

- ఎల్. కోట గ్రామంలో పర్యటించిన జనసైనికులు
- షణ్ముఖ వ్యూహంతో సమగ్రాభివృద్ధి
- పార్టీ నాయకులు వబ్బిన సత్యనారాయణ



**శృంగవరపుకోట, (జనస్వరం) :** జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన కల్యాణ్ ఆలోచనలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో భాగంలో ఆదివారం జనసేన నాయకులు ఎల్.కోటలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసైని కులు గ్రామంలో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్తూ పార్టీ సిద్ధాంతాలు వివరిం చారు. జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహం గురించి ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో క్లిష్ట పరిస్థితు లు నెలకొన్నాయన్నారు. ధరలు విపరీతంగా పెరిగి, ఆదాయం లేని పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిం దని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో నిస్వార్థపరుడైన పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి అవసరమని స్పష్టం చేశారు. జనసేన అధికారంలోకి వస్తే అమలు చేయబోయే షణ్ముఖ వ్యూహంతో రాష్ట్ర భవిష్యత్ మారిపోనుందని పేర్కొన్నారు.

# సురక్షితమైన ఆర్టీసీ ప్రయాణాన్ని సామాన్య ప్రజలకు దూరం చేస్తున్న జగన్ రెడ్డి



**పామిడి (జనస్వరం) :** అనంతపురం జిల్లా పామిడి మండల అధ్యక్షుడు యం. ధనుంజయ మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఆర్టీసీ ఛార్జీలను పెంచుకుంటూ పోతుంది. ఈ వైసీపీ ప్రభుత్వం సామాన్య ప్రజలు ప్రయాణాలు చేయాలంటే చార్జీలకు భయపడి ప్రయాణాలను వాయిదా వేసుకునే పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజలు తమ గమ్యస్థానానికి చేరాలనే ఆత్రుతతో ఆర్టీసీ బస్సులో చార్జీల మోత భరించలేక ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణిస్తుడటం వల్ల ప్రమాదాలు కూడా ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలలో కొందరు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇంకొందరు జీవితాంతం జీవచ్ఛవంల బ్రతుకుతున్నారు, కాబట్టి సామాన్య ప్రజలను, పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ చార్జీలను ప్రభుత్వం వెంటనే తగ్గించ వలసిందిగా జనసేన పార్టీ డిమాండ్ చేస్తోంది.

## నారీస్వరం

# నూతన విద్యా విధానం ప్రాధమిక విద్య దూ(భా)రం

"విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి విద్య గురుండు విదేశబంధుడున్
విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబు లేదిలన్
విద్య నృపాల పూజితము విద్య నేరుంగనివాడు మర్త్యుడే" అని భర్తృహరి సుభాషితం.

బోధన, అభ్యాసం ద్వారా నైపుణ్యాలను వెలికి తీస్తూ పరిజ్ఞానాన్ని, జ్ఞానాన్ని అందించటమే విద్య అలాంటి విలువైన విద్యను 6 నుండి 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి నిర్బంధం గా అందించాలనే రాజ్యాంగం ఇచ్చిన విద్యా హక్కుచట్టం చేసి ఎన్నో లక్షల మంది చిన్నారుల భవిష్యత్తుకు జీవం పోస్తూ దేశ ప్రగతికి పునాదులు వేస్తున్నారు ,అయినా లక్షల మంది నిరక్షరాస్యులుగానే మిగిలి పోతున్నారు. మాతృభాషలకు ప్రాధాన్యం ఇస్తూ అందరికీ, అందుబాటులో విద్యను అందించుటకు 34 సంవత్సరాల తర్వాత రూపుదిద్దుకున్న జాతీయ విద్యా విధానం ఆధారం చేసుకొని రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా కొత్త విద్యా విధానం జి వో 117 ద్వారా ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ (Rationalisation) అంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయం విద్యార్థులను, విద్యార్థుల తల్లితండ్రులను, పాఠాలు భోదించే ఉపాధ్యాయులను సైతం అయోమయా నికి గురిచేస్తున్నాయి. జాతీయ విద్యా విధానంలో పూర్వ ప్రాథమిక విద్య (Pre Primary Education) పై దృష్టిపెడుతూ 10+2 విద్య స్థానంలో 5+3+3+4 సంవత్సరాల విద్యా విధానంగా ఇ 3-8, 8-11, 11-14, 14-18 సంవత్సరాల విద్యార్థులను విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దే ప్రయ త్నం కానీ మన రాష్ట్రంలో

1.ఫౌండేషన్ స్కూల్స్ : ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2, ప్రిపరేటరీ ఫస్ట్ క్లాస్, 1వ, 2వ తరగతితో ఉంటాయి. ఎస్జీటీ ఒక్కరు మాత్రమే ఉంటారు. ప్రిలిమినరీ స్కూళ్లు (3, 4, 5 తరగతులు) ఈ పాఠశాలల్లో 3, 4, 5 తరగ తులు చదువుతున్న విద్యార్థులను 3 కిలోమీటర్ల పరిధిలోపు ఉన్న యూపీఎస్ లేదా హైస్కూల్‌గా విభజించారు.

2. మిడిల్ స్కూళ్లు (6-8 తరగతులు), 150 మందిని మించి విద్యార్థుల సంఖ్య ఉంటే ఉన్నత పాఠశాలగా పరిగణిస్తారు ప్రధానోపాధ్యాయుడిని నియమిస్తారు. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండి ఇప్పటికే ఆ పోస్టు ఉంటే దాన్ని సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టుల్లో కలిపి హేతుబద్ధీకరణగా లెక్కిస్తారు. 5 కి.మీ పరిధిలో సెకండరీ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను బట్టి తెలుగు, ఆంగ్ల మాధ్యమం పాఠశాలలుగా పరిగణిస్తారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్న విభాగాన్ని మూసేస్తారు. అక్కడి మిగులు ఉపాధ్యాయులను మరో పాఠశాలకు బదిలీ చేస్తారు

3. సెకండరీ స్కూళ్లు : (9నుంచి 12 తరగతులు) గా విభజించారు. ప్రీ ప్రైమరీ, ఫౌండేషనల్, సెకండరీ స్కూళ్లను మ్యాపింగ్ ద్వారా గుర్తించి ఇంటికి దగ్గరగా ప్రీ ప్రైమరీ స్కూళ్లు. 1 కి.మీ పరిధిలో ఫౌండేషన్ స్కూలు, 3 కి.మీ పరిధిలో సెకండరీ స్కూలు ఉండాలి. ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి ప్రాథమిక స్థాయిలో1:30, మాధ్యమిక స్థాయిలో 1:35, సెకండరీ స్థాయిలో 1:40 ఉండాలి. నూతన విద్యా విధానంలో పాఠశాల వ్యవస్థను నాశనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ జీఓలను సూచిస్తూ పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణకు జారీ చేసిన జీఓలో 1 నుంచి 8 తరగతి వరకు ఒకే మాధ్యమంలో విద్యా బోధన ఉంటుందని జీఓలో తెలి పినా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయట్లేదు హైకోర్టు తీర్పుని ఉల్లం ఘిస్తూ ఆంగ్ల మాధ్యమాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న ఎత్తుగడ. ఈ పాఠశాలల విలీనం వలన చదువు మానేసే వారి సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. నూతన విద్యా విధానం ముసుగులో ఉపాధ్యా యుల, పాఠశాలల సంఖ్యను తగ్గించాలన్నదే ప్రభుత్వ పరోక్ష ఉద్దేశ్యం.ఇది ఇలాగే కొనసాగితే డీఎస్సీ కొరకు ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు నిరాశే, ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ఉండదు. విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదం లో పడవేస్తూ విలీనం చేయాలి అనుకోవటం తప్పు విద్యా వ్యవస్థలోచేస్తున్న మార్పుల వల్ల ప్రయాణించే దూరం పెరగటం,ముఖ్యంగా ఆడపిల్లలను దూరం పంపటం ఇష్టపడని తల్లిదండ్రులు సౌకర్యంగా లేకపోతే చదువు మధ్యలో ఆపివేసే పరిస్థితులు ఉంటాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశా లలు విలీనం పేరుతో మూసివేయడం దారుణం. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుం టున్న నిర్ణయాల వల్ల ప్రాథమిక విద్య హక్కు ప్రమాదంలో పడింది. 3, 4, 5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేయడం వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అవుతుంది. సంస్కరణలు అవసరమే కానీ సాధ్యాసాధ్యాలు చూసు కోవాలి, విద్యను అందించే క్రమంలోవిద్యార్థులు విద్యకు దూరం కాకూడదు ప్రాథమిక విద్య చదువుకొనే పిల్లలు హై స్కూల్‌లో చేరటం వల్ల ఒక్కొక్కటి గా చదువుతూ ఉత్తీర్ణత సాధించవలసిన విధానం మారిపోయి విజ్ఞానం అందదు, వికాసం జరగదు.

- టీం నారీస్వరం

# "జనవాణి - జనసేన భరోసా"కు భారీ స్పందన

(మొదటిపేజీ తరువాయి)

బటన్ నొక్కి విడుదల చేసిన బీమా సొమ్ములు తమకు అన్ని అర్హతలు ఉన్నా రాలేదని మరికొంత మంది రైతులు చెప్పారు. కోల్డ్ స్టోరేజ్ లు లేక్క గిట్టుబాటు ధర రాక పడుతున్న కష్టాలు చెప్పుకున్నారు. గిట్టుబాటు ధర రాక పడుతున్న ఇబ్బందులు, కౌలు రైతుల సమస్యలు రైతులు వివరించారు. గత నెల 19వ తేదీన ప్రకాశం జిల్లా, ఇంకొల్లు మండలం, వంకాయలపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు బాలినేని వినోద్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడడంతో పాటు అతని భార్య ఆత్మహత్య యత్నం చేసి చావుబతుకుల మధ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని జనవాణి - జనసేన భరోసా వేదికపై ఆ రైతు కుమారులను పరామర్శించారు. వారికి జనసేన పార్టీ తరపున రూ. లక్ష ఆర్థిక సాయాన్ని చెక్ రూపంలో అందచేశారు. టిడ్కో గృహాల నిర్మాణం పూర్తయి నప్పటికీ ఏళ్ల తరబడి వాటిని తమకు కేటాయించకుండా ప్రభుత్వం ఇబ్బందుల పెడుతున్న అంశంపై పట్టణ ప్రాంత వాసులు అర్జీలు సమర్పించారు. విద్యార్థులు వైసీపీ ప్రభుత్వం ఫీజు రీఎంబర్స్ మెంటు. నిలిపివేసిన విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులపై కూడా ఫిర్యాదులు వచ్చాయి. విదేశీ విద్యోన్నతి పథకం నిలిపివేతతో పడుతున్న విద్యార్థులు ఎదురవుతున్న సమస్యలను మైనారిటీ, కాపు సంఘాలు వివరించాయి. గ్రామాల్లో రహదారులు, మౌలిక వసతుల కల్పన మీద భారీ ఎత్తున అర్జీలు అందాయి. అధికార పార్టీ దాష్టికాలు, దౌర్జన్యాలపైనా, రాష్ట్రంలో శాంతి భద్రతల దుస్థితిపైనా పవన్ కళ్యాణ్‌కి అర్జీలు భారీగా వచ్చాయి. ముఖ్యమంత్రి తాడేపల్లి ప్యాలెస్ చుట్టుపక్కల ఇళ్ల ఖాళీ చేయించిన విషయంపై జనసేన పార్టీకి ఫిర్యాదు చేసినందుకు ప్రభుత్వం నుంచి ఎదురైన వేధింపులపై ఆ ప్రాంత యువతి శివక్షి జనవాణిలో పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. కైకలూరు నియోజకవర్గం కాళ్ల గ్రామంలో అధికార పార్టీ నాయకుల దాష్టికాలకు పడుతున్న ఇబ్బందులను ఆ గ్రామస్తులు చెప్పుకున్నారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న వేధింపులను వివరించారు. ప్రకాశం జిల్లా, కనిగిరి, కృష్ణా జిల్లా, తిరువూరు, మైలవరం, జగ్గయ్యపేట గ్రామాల్లో భూగర్భ జలాల కాలుష్యంతో కిడ్నీ వ్యాధులు ప్రబలి వారు పడుతున్న ఇబ్బందులు పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చాయి. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫించన్లు, డయాలసిస్ సౌకర్యాలు అందడం లేదని బాధితులు వాపోయారు. ప్రభుత్వం నుంచి సౌకర్యాలు అందేలా ఒత్తిడి తేవాలని పవన్ కళ్యాణ్‌ని వేడుకున్నారు. విజయవాడ ఆటో నగర్ కార్మిక సంఘాలు, ఆటో ఓనర్లు, వర్కర్స్ యూనియన్ల సభ్యులు... టైలర్లు... వెలిగొండ భూ నిర్వాసితులు, వరికపుడిసెల ప్రాజెక్టు సాధన సమితి సభ్యులు అర్జీలు ఇచ్చారు. ప్రతి సమస్యను ఓపికగా విన్న పవన్ కళ్యాణ్ బాధితుల పక్షాన ప్రభుత్వంపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. దివ్యాంగులు, వృద్ధులు, కిడ్నీ వ్యాధులు లాంటి తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారు సమస్యలు, విన్నవించుకోవడానికి వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ వేదికపై నుంచి దిగి స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలు ఆలకించి, అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, పీఏసీ సభ్యులు కొణిదల నాగబాబు, విశ్రాంత ఐఏఎస్ అధికారి, పార్టీ నేత డి.వరప్రసాద్, పొలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్, కోశాధికారి ఎ.వి. రత్నం, ప్రధాన కార్యదర్శులు చిలకం మధుసూదన్ రెడ్డి, పెదపూడి విజయ్ కుమార్, పార్టీ కార్యక్రమాల నిర్వహణ విభాగం కన్వీనర్ కళ్యాణం శివశ్రీనివాస్, చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్, విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ కార్యదర్శులు అమ్మిశెట్టి వాసు, బేతపూడి విజయ్ కుమార్, సంయుక్త కార్యదర్శి రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

## సిప్లాన్ ఫ్యాక్టరీ మూయించాలి

నాయకులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదన్నారు. ఫ్యాక్టరీ వల్ల ప్రజలు, రైతులు, మూగజీవాలు దెబ్బ తింటున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోవట్లే దన్నారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి కొడిమి నారాయణ స్వామి, కార్యనిర్వాహక సభ్యుడు మధు, రాచనపల్లి వెంకటేష్, రాయల్ నరేష్, సదాశివ, ముస్తఫా, రామకృష్ణ, నజీమ్, పృధ్వి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలపై నవసందేహాలు ప్రభుత్వం స్పందించాలి

ప్రజా ధనాన్ని దోదుకుం టున్న విధానాన్ని పార్టీ శ్రేణులు నాగబాబు దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైసీపీ నాయకత్వం ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పించి ప్రజలను తప్పుదోవ పట్టించారని, వారు ఇచ్చిన హామీలు నెరవేర్చడం సాధ్యం కాదని తెలిసి ఇప్పుడూ రకరకాల సాకులతో సాధారణ ప్రజలకు కూడా సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారని చెప్పారు. జనసేన సంక్షేమ పథకాలకు ఎప్పుడూ వ్యతిరేకం కాదని, ప్రభుత్వ పథకాలు పాలకుల సంపాదన మార్గాలుగా మారకుండా ప్రతి పేద కుటుంబానికి చేరాలనేది జనసేన లక్ష్యమని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే ప్రతి పేద కుటుంబానికి పది లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ సహాయం అందజేసే బృహత్తర ప్రణాళిక జనసేన దగ్గర ఉన్నదని తెలిపారు. జనసేన పరిపాలనలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య బాధ్యతాయుతమైన వ్యవస్థ పని చేస్తుందని స్పష్టం చేశారు.

# నిమ్మళపాడు మైనింగ్ నుండి అరుకును కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

గిరిజనులకు నడిచే దారిని.. అనుమతులు ఇవ్వని మైనింగ్‌కి ఏ విధంగా అనుమతి ఇచ్చారన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న అమాయక గిరిజనులను మాయమాటలతో మభ్యపెట్టి కాల్ సైట్ మైనింగ్ అక్రమంగా తీసుకొని పోతున్నారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వము ఈ మైనింగ్ మీద ఉన్న శ్రద్ధ గిరిజనుల మీద ఎందుకు లేదు సమాధానం చెప్పాలని జనసేన పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. గిరిజన చట్టాలను తుంగలో తొక్కి మైనింగ్ మాఫియాను ప్రత్యేకంగా పరోక్షంగా సహకరిస్తున్న వైసిపి నాయకులు, గిరిజన ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. 1996 చట్టపరంగా ఈ మైనింగ్ అక్రమంగా జరుగుచున్నదని, ఏ రోజు గ్రామసభ జరుగలేదని అలాగే అమాయక గిరిజనులను మభ్యపెట్టి దోచుకోవడంలో వైసిపి ప్రభుత్వము ముందుందని అధ్యక్షులు చిట్టం మురళి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు దండుసేన నవీన్ కుమార్, కొర్రా ప్రవీణ్ కుమార్, శ్రీరామ్ రాందాస్, లక్ష్మణ ప్రసాద్, రామకృష్ణ, అనంతగిరి మండల నాయకులు జి.మంగళ కొర్రా రమేష్, వీరమహిళా రత్నప్రియా పాల్గొన్నారు.

# వైసీపీ ప్లీనరీ... సర్కస్ కంపెనీని తలపించింది

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మూడేళ్ల తర్వాత చేసుకొంటున్న కార్యక్రమం కాబట్టి ప్రభుత్వం చేపట్టిన పనుల గురించి చెప్పుకొని... వాళ్ళ పార్టీకి మార్గనిర్దేశం చేసుకొంటారు. అనుకుంటే పరనిందకే ముఖ్యమంత్రి పరిమితమయ్యారన్నారు. గతంలో గ్రేట్ ఇండియన్ సర్కస్ కంపెనీ అని ఉండేది... ఆ సర్కస్ కంపెనీ మాదిరి పెద్ద పెద్ద టెంట్లు వేసుకొని పులులు, సింహాలు అంటూ ప్రసంగాలు సాగించారని వ్యాఖ్యానించారు. అధికార దుర్వినియోగానికి పరాకాష్టలా సాగిన వైసీపీ ప్లీనరీ ప్రహసనంలా సాగిందన్నారు. శనివారం సాయంత్రం విజయవాడ మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "చాన్నాళ్ల తర్వాత నిర్వహిస్తున్న వైసీపీ ప్లీనరీలో ఏం చెబుతారా అని రాష్ట్ర ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూశారు. అధికార దుర్వినియోగంతో, పాలనా యంత్రాంగాన్ని విచ్చలవిడిగా ఉపయోగించుకుని అద్భుతమైన సభ, భారీ ఎత్తున ఏర్పాట్లు చేశాం అని ఊదరగొట్టారు. లక్షలాది మంది వస్తున్నారన్ని ప్రలోభపెట్టి చివరికి వ్యక్తిగత రాజకీయ విమర్శలకు పరిమితం అయ్యారు. ఇలాంటి అనవసరపు మాటలు రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. మాట్లాడే భాషలో కనీసం మర్యాదగా సంబోధించాల్సిన విషయాన్ని మర్చిపోయారు. గతంలో ముఖ్యమంత్రి ఏం మాట్లాడారో... ఏం చెప్పారో ప్రతి ఒక్కరికీ గుర్తుంది. ఉమ్మడి రాష్ట్ర శాసనసభ సాక్షిగా ఎవరు ఏం ప్రసంగాలు చేశారో కూడా గుర్తుంది. జగన్ రెడ్డిని, విజయమ్మని, కుటుంబ పాలనను తప్పుబడుతూ నాటి మంత్రులూ, ఎమ్మెల్యేలు ఎలాంటి ప్రసంగాలు చేశారో... వాళ్ళు ఇప్పుడేం మాట్లాడారో ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. పార్టీ ప్రణాళిక, సిద్ధాంతం అంతా ఒక వ్యక్తి చుట్టే తిరుగుతోంది. ఇది రాష్ట్రానికి ఏం మేలు చేస్తుంది.

**ఆయన క్రెడిబులిటీ గురించే చెప్పాలి**

జగన్ రెడ్డి కెడిబులిటీ గురించి సీనియర్ నాయకులు మాట్లాడడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ముఖ్యమంత్రి అసహనంతో మాట్లాడుతున్నారు. ఆయనలో అభద్రతాభావం కనిపిస్తోంది. గడప గడపకు కార్యక్రమం విజయవంతం చేయాలని వేదిక మీద నుంచి బతిమాలాడుకుంటున్నారు. అసలు సభలో పద్ధతిగా ఎంత మంది మాట్లాడారు. ప్రతిపక్షాలపై నోరుపారేసుకోవడానికి, మీడియాను తిట్టడానికి, బూతులు తెట్టడానికి అంత ఖర్చు పెట్టారా?

**రూ. 2 వేల కోట్ల అభయహస్తం నిధులు కాజేశారు**

ముఖ్యమంత్రి ప్రసంగంలో రైతాంగానికి రూ. లక్ష 27 వెల కోట్లు ఇచ్చి ఆదుకున్నానని చెప్పుకున్నారు. అదే నిజం అయితే రాష్ట్రంలో ఎందుకు మూడు వేల మంది ఆత్మహత్య చేసుకున్నారు. రైతుల్లో మీరు ఎందుకు భరోసా నింపలేకపోయారు. మహిళా సాధికారత గురించి మాట్లాడి ప్రతి చెల్లెమ్మకు న్యాయం చేశామన్నారు. ప్రతి చెల్లికి రూ. 37 వేలు ఇచ్చామన్నారు. అలాగైతే రూ. 2 వేల కోట్లు అభయహస్తం నిధులు ఎందుకు కాజేశారు? ఉద్యోగుల జీపీఎఫ్ నిధులు ఎందుకు మాయం చేశారు.

**మీ మంత్రిని ఒక్కసారైనా పలకరించారా?**

కోనసీమ అల్లర్ల గురించి మాట్లాడుతున్నారు. ఆ ఘటనపై నేటికీ ముఖ్యమంత్రి స్పందించలేదు. మంత్రి విశ్వరూప్‌ని, ఆయన కుటుంబాన్ని ఒక్కసారైనా పరామర్శించారా? కులాల మధ్య కుంపట్లు, మతాల మధ్య విద్వేషాలు పెట్టడము జగన్ రెడ్డి నైజం. అల్లర్లు జరిగితే ఆ ప్రాంతంలో త్వరగా శాంతి నెలకొల్పాలని, అంతా సోదరభావంతో మెలగాలని అందరి కంటే ముందు స్పందించిన వ్యక్తి పవన్ కళ్యాణ్. ఇదే విజయవాడలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజానీకానికి చక్కటి సందేశం ఇచ్చారు. అక్కడి ఘటనల్లో పిల్లల్ని వధించి, కేసులతో ఎన్నో కుటుంబాలను క్షోభకు గురి చేసిన ఘనత జగన్ రెడ్డిది. ఓట్ల కోసం సమాజాన్ని విభజించి పాలించిన ఘనత మీది.

**మేనిఫెస్టో ఎక్కడ పూర్తి చేశారు?**

95 శాతం మేనిఫెస్టో పూర్తి చేశామని చెప్పారు. నిజంగా మీరు మేనిఫెస్టో పూర్తిగా అమలు చేశారా? అలా అని ఎవరైనా మిమ్మల్ని అభినందించారా? అదే నిజం అయితే మార్చిలోగానీ ఏప్రిల్ లోగానీ ఎన్నికలకు రండి తేల్చుకుందాం. ఢిల్లీ చుట్టూ తిరిగి ముందుగానే ఎన్నికలు పెట్టుకుందామని చెప్పుకొచ్చారుగా? ప్యాన్ విపరీతంగా తిరిగిందని చెబుతున్నారు. తిరగాల్సిన దానికంటే ఎక్కువగా తిరిగినా ఊడి కింద పడుతుంది. అది మర్చిపోయి మాట్లాడుతున్నారు. మీ సొంత నియోజకవర్గంలో 13 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ నియోజకవర్గం పులివెందులలో మీకు నిజంగా ప్రజాభిమానం ఉంటే అన్ని బారికేడ్లు పెట్టుకుని, అంతమంది పోలీసులను పెట్టుకుని ఎందుకు వెళ్లాల్సి వచ్చింది.

**మూడేళ్ల పాలనలో ఒక్క అర్జీ స్వీకరించారా?**

జగన్ రెడ్డి ప్రసంగం ఆద్యంతం మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. ఎన్నికలు పెట్టండి. మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలు తీర్పు ఇస్తారు. ఇన్ని అప్పులు ఎందుకు చేశారో... ఎక్కడ ఖర్చు చేశారో... ఎందుకు అభివృద్ధి చేయలేదో ప్రజలకు చెప్పాలి. ప్లీనరీలో గృహ నిర్మాణం గురించి గొప్పగా మాట్లాడారు. గత ఆదివారం జరిగిన జనవాణి - జనసేన భరోసా కార్యక్రమంలో 34 అర్జీలు టిడ్కో ఇళ్ల గురించే వచ్చాయి. నిర్మాణం పూర్తయ్యాక ఒక్క గృహ ప్రవేశం చేయించలేని పరిస్థితి. గత వారం జనవాణి కార్యక్రమంలో 427 అర్జీలు నేరుగా పవన్ కళ్యాణ్ ప్రజల నుండి స్వీకరించారు. అందులో 200కు పైగా విజయవాడ నుంచే వచ్చాయి. మూడేళ్ల పాలనలో సామాన్యుడి నుంచి ముఖ్యమంత్రిగా ఒక్క అర్జీ స్వీకరించింది లేదు. అధికారాన్ని, పదవిని మీ కోసం, మీ చుట్టూ ఉన్న వారి కోసమే. ప్లీనరీలో సీనియర్ నాయకులు చేసిన ప్రసంగాలు ఆశ్చర్యపరిచాయి. సంక్షమం ప్రభుత్వం అయితే ఎందుకు పెన్షన్లు, రేషన్ కార్డులు కట్ చేశారు. ఎందుకు కొంత మందికే సాయం చేశారు. ఎందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు? మీ ఉపన్యాసాల్లో బలం, దమ్ము లేక కావాలని ఆ వేదికను పిచ్చి పిచ్చి ఆరోపణలు చేసేందుకు ఉపయోగించుకున్నారు. రాష్ట్ర నిర్మాణం కోసం, యువతకు ఉపయోగపడే విధంగా ఒక్క మాట మట్లాడలేదు. జగన్ రెడ్డి వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం. వైసీపీ పాలనలో సంక్షేమం కేవలం గోబెల్స్ ప్రచారమే.

**మీ వైఫల్యాలు ప్రజలకు అర్ధమవుతున్నాయని భయపడుతున్నారు.**

బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా మేము చేయాల్సిన కార్యక్రమాలు ధైర్యంగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాం. ఆత్మహత్య చేసుకున్న కాలు రైతుల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ అండగా నిలబడితే మీరు మాట్లాడే మాటలు బాధాకరం. మీ వైఫల్యాలు ప్రజలకు అర్ధమవుతున్నాయన్న భయం మీలో ఉంది. పవన్ కళ్యాణ్ సొంత డబ్బుతో రైతుల్ని ఆదుకుంటే విమర్శలు చేస్తారా? ఆదివారం విజయవాడలో రెండో విడత జనవాణి కార్యక్రమం నిర్వహిస్తున్నాం. గత వారం కార్యక్రమానికి అద్భుత స్పందన వచ్చింది. పవన్ కళ్యాణ్ విరామం లేకుండా ఆరు గంటల పాటు వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గర నుంచి ఓపికగా అర్జీలు స్వీకరించారు. అలాంటి నాయకత్వం రాష్ట్ర ప్రజలకు అవసరం. పవన్ కళ్యాణ్‌ని చూసి మీరు 'నేర్చుకోవాలి" అన్నారు.

**జనసేనలో చేరిన గుడివాడ వైసీపీ నాయకులు**

అనంతరం కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు పాలంకి వెంకట కృష్ణ సారది బాబు, పారిశ్రామికవేత్త పాలంకి వెంకట కృష్ణ మోహన్ బాబు జనసేన పార్టీలో చేరారు.

నాదెండ్ల మనోహర్ వీరికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్, నెల్లూరు జిల్లా అధ్యకులు చెన్నా రెడ్డి మనుక్రాంత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, పార్టీ నేతలు డి.వర ప్రసాద్, రావి సౌజన్య, మండలి రాజేష్ పాల్గొన్నారు.

# మహిళలు దాచుకునే పొదుపు డబ్బులను కూడా వైసీపీ ప్రభుత్వం వదలట్లేదు

**- మహిళల పొదుపు డబ్బుల్ని షూరిటీగా చూపెట్టి ప్రభుత్వం బ్యాంకుల నుండి ఋణం తెచ్చుకుంటోంది**

**- నెల్లూరులో కొన్ని బ్యాంకులు మహిళల పొదుపు గ్రూపు ఖాతాలో లక్ష రూపాయలకు పైగా ఉన్న దాంట్లోనే గ్రూపు సభ్యులకు వ్యక్తిగత రుణాలు ఇస్తామంటున్నారు**

**- పవనన్న ప్రజాబాటలో వైసీపీ ప్రభుత్వ తీరుని ఎండగట్టిన జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**

**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 49వ రోజున పాత చెక్ పోస్ట్ సెంటర్, అహ్మద్ నగర్, బోడిగాడితోట ప్రాంతాలలో జరిగింది. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి కుటుంబాన్ని పలుకరించిన కేతంరెడ్డికి పలువురు తమ సమస్యలను విన్నవించారు. సావధానంగా ప్రతి ఒక్కరి సమస్యను విన్న కేతంరెడ్డి ఆ సమస్యల పరిష్కారానికి తమ వంతు పోరాటం చేస్తామని ప్రజలకు భరోసా కల్గించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి దృష్టికి పలువురు మహిళలు తమ పొదుపు గ్రూపు ఖాతాల్లో తాము దాచుకున్న డబ్బు



లో నుండి ఋణం అవసరం ఉన్న సభ్యులకు ఇవ్వమంటే కొన్ని బ్యాంకులు ఇవ్వట్లేదని వాపోయారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా లక్ష రూపాయలను పొదుపు గ్రూపు ఖాతాలో ఉంచాలని, లక్షకు మించి దాచి పెట్టున్న డబ్బులో నుండి మాత్రమే గ్రూపు లీడర్లు చెప్పిన సభ్యులకు ఋణం ఇస్తాం అని చెప్తున్నారని వాపోయారు. మహిళల సమస్య విన్న కేతంరెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు డబ్బుల్ని షూరిటీగా చూపెట్టి వ వైసీపీ ప్రభుత్వం బ్యాంకుల నుండి కోట్లాది రూపాయల ఋణం తీసుకుని ఉందన్నారు. ఒక్కో గ్రూపులో లక్ష రూపాయల మహిళల పొదుపు డబ్బుని ఆ షూరిటీ క్రింద కొన్ని బ్యాంకులు ఉంచుకుంటున్నాయని, అందుకే ఆ డబ్బులో నుండి గ్రూపు సభ్యులకు అవసరం ఉన్నా, సభ్యులందరి ఆమోదం ఉన్నా బ్యాంకులు ఋణాలు ఇవ్వట్లేదన్నారు. ఆడబిడ్డలు దాచుకున్న డబ్బుని తనఖా పెట్టి రుణాలు తెచ్చుకునే ముఖ్యమంత్రి భారతదేశంలో ఎక్కడా లేరని, ఒక్క జగన్ రెడ్డికే ఈ ఘనత దక్కుతుందని ఎద్దేవా చేసారు. మహిళల్ని ఇంతలా మోసం చేస్తున్న వైసీపీని ఈసారి ఓడించాలని, మహిళలందరూ పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆశీర్వదించాలని, పవనన్న ప్రభుత్వంలో మహిళా సాధికారత సాధ్యమవుతుందని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్.కోటలో జనం కోసం జనసేన



**విజయనగరం (జనస్వరం) :** జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన కల్యాణ్ ఆలోచనలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో భాగంలో ఆదివారం జనసేన నాయకులు ఎల్.కోటలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ నాయకులు వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసైనికులు గ్రామంలో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్తూ పార్టీ సిద్ధాంతాలు వివరించారు. జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహం గురించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ధరలు విపరీతంగా పెరిగి, ఆదాయం లేని పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈతరుణంలో నిస్వార్థపరుడైన పవన్ కల్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి అవసరమని స్పష్టం చేశారు. జనసేన అధికారంలోకి వస్తే అమలు చేయబోయే షణ్ముఖ వ్యూహంతో రాష్ట్ర భవిష్యత్ మారిపోనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు జనసేన

**ఆమదాలవలస, (జనస్వరం) :** ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం పాపరాజుపేట, లక్ష్మింపేట గ్రామాలలో జనసేనపార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ పేడాడ రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో గడపగడపకు వెళ్లి, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని, అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే జనసేనపార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ మనోగతాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొందూరు మండల నాయకులు అసిరి నాయుడు, చిన్నం నాయుడు, అప్పలనాయుడు, బాబురావు, సూర్య, రమణ, రాజు, సిమ్మి నాయుడు, దినేష్, ఆ గ్రామ జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పంతాలకు పోయి ప్రయాణీకులకు నరకం చూపిస్తున్న అధికారులు



**లక్ష్మణ కుటాల**

**కదిరి (జనస్వరం) :** అననతపురం ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల మాట్లాడుతూ కదిరి మున్సిపల్ అధికారులపై ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ పంతాలకు, పట్టింపులకు పోయి కదిరి పట్టణంలోని కాలేజ్ సర్కిల్ నుంచి వలిసాబ్ రోడ్డు వరకూ ప్రజాధనాన్ని నిర్వీర్యం చేశారన్నారు. రోడ్డు పూర్తిస్థాయిలో వెయ్యకుండా, రోడ్డుకు ఇరువైపులా కాలువల నిర్మాణం చేపట్టకుండా, మార్గం మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా, హడావిడి చేసి అసంపూర్ణంగా రోడ్డు పనులు చేశారు. పూర్తిగా చేశారా అంటే అదీ లేదు, మొన్న కురిసిన వర్షానికి కాలువల్లో ప్రవహించే మురు గు నీరు మొత్తం మోకాళ్ళ లోతువరకు నిలిచాయి. ఈ విషయం తెలుసుకున్న అధికారాలు సదరు రోడ్డు కాంట్రాక్టర్ రోడ్డు మధ్యలో వేసిన డివైడర్ కి పెద్ద పెద్ద రంధ్రాలు చేసి తాత్కలికంగా ఉపశమనం కల్పించారు. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఏదైనా వాహ నం ఢీ కొంటే అనుకోని ప్రమాదం జరిగితే మాత్రం అందుకు పూర్తి బాధ్యత విద్యుత్, మునిసిపల్ అధికా రులే వహించాల్సి ఉంటుందని అన్నారు. రోడ్డు మధ్య లో గ్రాఫిక్స్ లాగా అత్యంత సుందరంగా రహదారి తీర్చి దిద్దుతాము అని చెప్పి డివైడర్ మధ్యలో మట్టి వేసి మొక్కలు పెట్టి వాటి కోసం వాటర్ డ్రిప్పులు ఏర్పాటు చేశారు. కానీ అక్కడ ఒక్క మొక్క కూడా లేదు, కానీ బిల్లులు మాత్రం చేసుకున్నారు. ప్రజలకు, ప్రజాధనాని కి జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు వారి నిర్ల క్ష్యం కారణంగా రోడ్డు పనులు చేసే వాళ్లకు నిర్లక్ష్య ధోరణిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం పని చేస్తే బాగుంటుందని అన్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయనగరం (జనస్వరం) :** ఎక్కడ కష్టమున్నా జనసేన ముందుంటుందని మరలా నిరూపించుకున్నారు జనసైనికులు. వేపాడ మండలం సోంపురం గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ కూతురుకి మూడు నెలల క్రితం కవల పిల్లలకు జన్మనిచ్చింది. ఏడవ నెలలో ప్రసవం అవడంతో పిల్లలకు రెండు నెలలుగా హాస్పిటల్లో ఇబ్బందులు పడుతూ నేటికీ చాలా మొత్తంలో డబ్బులు ఖర్చయ్యాయి. ఈ విషయం తెలిసిన సోంపురం జనసైనికులు మనకు తోచినంతలో మనం సాయం చేయాలని పెద్ద మనసు చేసుకొని జనసైనికులు రూ.9000లు పోగు చెయ్యగా దానికి రూ.11000లు జొన్నపల్లి సత్తిబాబు, రూ.5000లు, సుంకరి అప్పారావు రూ.5000లు, అలమండ రాంబాబు రూ.1000లు కలిపి మొత్తం రూ.20000లు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న శివశంకర్ వాళ్ళతో మాట్లాడి మీకు జనసైనికులు అండ ఎప్పుడు ఉంటుందని చెప్పి హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడదాం అని చెప్పి వాళ్ళ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# ఒంటరి వృద్దులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**విజయనగరం (జనస్వరం) :** శృంగవరపుకోట నియోజకవర్గంలో జనసేన పార్టీ యువనాయకుడు పెదిరెడ్ల రాజశేఖర్ నిరుపేద ఒంటరి వృద్దులకు నిత్యావసరకులు ఫర్ ధ పీపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించారు. పెదిరెడ్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద ఒంటరి వృద్దులకు సహాయం అందించడం చాలా సంతృప్తి కలిగిస్తుందని, ఇలాంటి వృద్దులకు చాలామంది దాతలు ముందుకు వచ్చి ఈ ట్రస్ట్ ద్వారా మరెన్నో కార్యక్రమాలు చేసి ఓల్డేజ్ హొూమ్ స్థాపించేందుకు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. తనవంతు తోచినంతలో ఈ ట్రస్ట్ ద్వారా ఒంటరి వృద్దులకు నిత్యం సాయం చేస్తానని హామీ ఇచ్చారు.



# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**పాలకొండ, (జనస్వరం) :** పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం, నడుకూరు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్, జనసైనికుడు మత్స పుండరీకం ముందుగా దీపజ్యోతిని వెలిగించి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆరని విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు అని, బ్రిటీష్ వారికి వణుకు పుట్టించిన వీరుడు, అతడే ఒక సైన్యంగా మన్యం ప్రాంతం ఓ కార్య క్షేమంగా మలచుకొని ఎందరికో ధైర్యం నింపాడు. విల్లంబు చేతపుని స్వతంత్ర పోరాటంలో విప్లవాగ్ని రగిల్చిన గొప్ప స్వాతంత్ర్య ఉద్యమ కారుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. జనసైనికులు అల్లూరి సీతారామరాజుని ఆదర్శంగా తీసుకొని జనసేన పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ సిద్ధాంతాలలో కులాల ప్రస్తావన లేకుండా, పర్యావరణ పరిరక్షణ, అటవీ ప్రాంతాన్ని (మన్యం ప్రాంతాలను ) రక్షించి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని అల్లూరి సీతారామరాజు తదితర స్వతంత్ర ఉద్యమకారులను ఆదర్శంగా తీసుకొని పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారు. రాష్ట్రంలో, దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాడానికి చిహ్నమే



జనసేన పార్టీ జండాలో ఎరుపురంగు అని, స్వచ్ఛమైన, నీతివంతమైన పాలన అందించడమే జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ లక్ష్యం అని మత్స పుండరీకం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు చింత గోవర్ధన్, తాడి అంజి బాబు, వావిలిపల్లి విశ్వేశ్వర రావు, వాన కైలాష్, బి.పి.నాయుడు, కంటు మురళి, వావిలిపల్లి నాగభూషన్, దండేల సతీష్, అన్ను రామకృష్ణ, కంటు గణేష్, మంతిని బాను తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఆర్టీసీ చార్జీలను తగ్గించాలి

### కడప జనసేన నాయకులు



**కడప (జనస్వరం) :** ఏపీ ప్రభుత్వం, మూడవసారి ముచ్చటగా బస్ చార్జెస్ పెంచుతూ నోటిఫికేషన్ జూన్ 30న విడుదల చేసింది. డీజిల్ రేట్స్ పెరగటం వలన పెంచారని కాకమ్మ కథలు చెబుతున్నారని కడప జనసేన నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ దాదాపు రూ.720 కోట్లు ప్రజల పైన భారం పడుతోందన్నారు. ఇలా టీడీపీ, వైసీపీ ఎవరు వచ్చిన సామాన్య ప్రజలపై పెను భారం పడుతోందన్నారు. ఆస్తి పన్ను, చెత్త పన్ను, విద్యుత్ చార్జెస్ ఇలా ప్రజల్ని చాకిరేవు వేసి బాది నట్లు బాదుతున్నారు. మన దగ్గర నుంచి వివిధ రకాల పన్నులు వసూలు చేసి మనకి వేదో మంచి చేసినట్లు డ్రామాలు ఆడుతున్న టీడీపీ, వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు. చిల్లర ఓట్లు కొనడానికి మనకి పడవేసి, కోట్లు వెనుక వేసు కుంటున్నారు. ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. అధికారంలోకి వచ్చాక రెండు సార్లు ఆర్టిసి చార్జెస్ పెంచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆర్టిసి చార్జీలు పెంచామన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు విరుసు పడతారు, అధికారంలోకి రాగానే మళ్లీ అదే చేస్తారు. ఏమిటో ఈ విడ్డురమన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. అనంతరం డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందించారు.

## సొమ్ము ప్రజలది - సోకు ప్రభుత్వానిది?

### చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత



**మదనపల్లి, (జనస్వరం) :** "సొమ్ము ప్రజలది సోకు ప్రభుత్వానిది" అన్నట్లు మన రాష్ట్రంలో అధికార వైసీపీ ప్రభుత్వ తీరు ఉందని చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. వాలంటీర్స్ విషయంలో వైసీపీ నాయకులు పరిధులు దాటి మాట్లాడుతున్నారు. విజయసాయి రెడ్డి, హెూం మంత్రి తానేటి వనిత పార్టీ కార్యకర్తలకే వాలంటీర్స్ పోస్టు ఇచ్చామంటున్నారు. ఇక రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వారైతే ఒక అడుగు ముందుకు వేసి వాలంటీర్స్‌ను మనం ఇష్టమైన వారిని నియమించామని, పార్టీకి వ్యతిరేకంగా ఉంటే తీసేస్తామని, పార్టీ కార్యకర్తలనీ, వాలంటీర్స్ ను గ్రిప్‌లో ఉంచుకోమని తమ పార్టీ వారికి సలహాలు ఇస్తున్నారని మండిపడ్డారు. అంబటి రాంబాబు మీ పార్టీ కార్యకర్తలు, మీ పార్టీ కోసం పని చేస్తే మీ పార్టీ ఫండ్ నుండి జీతాలు ఇవ్వండి. ప్రజల ఖజానా నుండి జీతాలేందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. దీనినే సొమ్ము ప్రజలది సోకు అధికార పార్టీదని ఎద్దేవా చేశారు.

## సామాన్యుల నడ్డి విరుస్తున్న వైసీపీ

### నెల్లూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**నెల్లూరు (జనస్వరం) :** రాష్ట్ర ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాల్లో మూడు సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేదలు, సామాన్యుల వాహనంగా పేరొందిన ఆర్టీసీ లో ప్రయాణం ప్రయాణికులకు భారంగా మారిందన్నారు. ఆర్టీసీ యాజమాన్యం ప్రభుత్వం తో చర్చించి పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్న బస్సు ఛార్జిలను తగ్గించాలని, జనసేన పార్టీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అనంతరం ఆర్టీసీ అధికారులకు పెంచిన బస్సు ఛార్జిలను తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పారిచర్ల భాస్కర్, ఇంద్రవర్ధన్, శివ, కుమార్, సాయి, సంతోష్, మని, మోహన్, ఇమ్రాన్, సనత్, భార్గవ్, శరత్, విష్ణు, మస్తాన్, కార్తీక్, పెంచలయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# వీధి లైట్లు ఏర్పాటు చేయాలి



### జనసేన నాయకులు వబ్బిన శ్రీకాంత్

**పెందుర్తి (జనస్వరం) :** పెందుర్తి నియోజకవర్గంలో సబ్బివాలా చేలు వద్ద సుమారు 10 కుటుంబాలు నివసిస్తూ ఉన్నారు. మౌలిక వసతులు లేక చాలా ఇబ్బంది పడుతూ, కనీసం వీధిలైట్లు లేకపోవడం వలన రాత్రి సమయంలో పాములతో, బయటికి రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకుని వెళ్లిన పట్టించుకోలేదని స్థానిక ప్రజలు వాపోయారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో స్థానిక నాయకులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ ఆధ్వర్యంలో నరవ జనసేన పార్టీ ఆర్థిక సహాయంతో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా మౌలిక వసతులు లేక ఈ కాలనీ ప్రజలు బాధపడుతున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే సమస్యల కోసం మాట్లాడితే ఇంటికి రావాలని చెప్పడం సమంజసం కాదని, ప్రభుత్వాలు ప్రజల వద్ద పన్నులు తీసుకోవడంతో పాటు ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపాలన్నారు. స్థానిక కార్పొరేటర్ ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని తెలిపారు. ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనకు చెంప దెబ్బగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. దీన్ని స్ఫూర్తిని తీసుకొని ప్రభుత్వాలు ప్రజల మౌలికలు ఏర్పాటు చేయడంలో శ్రద్ధ చూపాలని కోరుకున్నారు. బొడ్డు నాయుడు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గడపగడపకు వైసీపీ అనే ప్రోగ్రాంలో చాక్లెట్లు పంచడం కాదు ప్రజా సమస్యలు తీర్చేడానికి పనిచేయడానికి మిమ్మల్ని గెలిపించారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ చెత్త పన్ను కట్టితేనే పెన్షన్లు, అమ్మవడి మీకు వస్తాయి. దానికి దీనికి ఏమిటి సంబంధం చెత్త పన్ను కట్టినప్పుడు మౌలిక వసతులు ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం ఉంటుందన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ జనసేన పార్టీ వారు ఈ వీధిలైట్లు ఏర్పాటు చేయడం వలన మాకు చాలా ఉపయోగం ఉంటుందన్నారు. రాత్రి సమయంలో పాములు, ఇతర అపాయలు నుంచి మాకు వెసులుబాటు కలుగుతుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర శ్రీనివాస్, బోబ్బర్ శీను, ప్రవీణ్, శంకర్ రావు, శివ, కుమార్, రాడి పెంటారావు, అప్పల రాజు, వీరమహిళలు జనసైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా దోపిడీని అరికట్టాలి : వాసగిరి మణికంఠ



**గుంతకల్ (జనస్వరం) :** జనసేన అనంత జిల్లా కార్యదర్శి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరించడం చాలా సిగ్గుచేటన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సామాన్య ప్రజల నడ్డివిరిచే విధంగా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు మరియు కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు పట్టికలు ఉన్నా ఆ నిబంధనలు పక్కనపెట్టి తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా వారి విద్యాసంస్థల్లోనే పాఠ్యపుస్తకాలను కొనాలనే నిబంధనలను పెట్టి అధిక ధరలకు అమ్ముతూ విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేస్తున్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో విద్యా దోపిడీ జరుగుతున్నా ప్రభుత్వం, విద్యాధికారులు అరికట్టేందుకు చర్యలు తీసుకోకుండా ఉండడం ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తున్నారు. అంతేకాకుండా విద్యాశాఖ ప్రతి సంవత్సరము 10 శాతం ఫీజులు మాత్రమే పెంచాలని ఆదేశాలున్న వాటిని పెడచెవిన పెట్టి కార్పొరేటర్ స్కూలు 20 నుండి 30 శాతం ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. విద్యా హక్కు చట్టం కింద ప్రతి సంవత్సరము కార్పొరేటు ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు ఉచిత విద్య రాష్ట్ర వ్యాప్తంగా ఎంతమంది విద్యార్థులకు అందుతుందో విద్యాశాఖ అధికారులు వివరాలు వెల్లడించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకై రాబోయే రోజుల్లో సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, వెంటనే కార్పోరేటు స్కూళ్ల ఆర్థిక దోపిడి నియంత్రణకై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్షంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



**పాలకొండ, (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గములో అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆధ్వర్యంలో ఆయనను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల్లో ఒకరు అల్లూరి సీతారామరాజు ఒకరని వాళ్ల అశయాలు ఆచరణలో పెట్టాలని యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం KNOW MY CONSTITUENCY



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పార్టీ బలోపేతం దిశగా నియోజకవర్గ ఇంచార్జ్ వినుత కోటా అడుగులు వేస్తున్నారు. ఆమె మాట్లాడుతూ KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి మండలంలోని రెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి, సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో సమస్యలు ప్రధానంగా తాగు నీరు సమస్య, డ్రైనేజీ కాలువలు, నిత్యావసర వస్తువుల ధరల పెంపు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు తమ దృష్టికి వచ్చాయని తెలియజేశారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కొరకు జనసేన పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు నితీష్ కుమార్, రవి కుమార్ రెడ్డి, శ్రీను, శ్రీనివాసులు, గిరీష్, అశోక్, కుమార్,తేజా, జనసైనికులు పాల్గొన్నారు.

## పెంచిన ఆర్టీసీ చార్జీలను తగ్గించాలి

### ఎమ్మిగనూరు జనసేన నాయకులు

**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** ఎమ్మిగనూరు జనసేన పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాసా రవి ప్రకాష్, లు మాట్లాడుతూ పెంచిన ఆర్టీసీ చార్జీలను వెంటనే తగ్గించాలంటూ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు కొన్ని నెల్లల వ్యవధిలోనే ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్యుడిపై అధిక భారాన్ని మోపిన ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్నిదే అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ రేట్లును తగ్గిస్తుంటే ఒకవైపు డీజిల్ పెట్రోల్ రేట్లును తగ్గించకుండా ఆర్టీసీ చార్జీలను పెంచడం ఏంటని ప్రశ్నించారు. సమయం సందర్భం లేకుండా ఆర్టీసీ చార్జీలు పెంచడం ఏమాత్రం సమంజసం కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రయాణికున్ని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ చార్జీలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినయ్, షబ్బీర్, వెంకటేష్, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు సిటీ గడ్డని జనసేన పార్టీ అడ్డాగా మారుస్తా

- కార్యకర్తల ఉత్సాహం నడుమ ఘనంగా జరిగిన 50వ రోజు పవనన్న ప్రజాబాట
- “ఉద్యమాల ముద్దుబిడ్డ కేతంరెడ్డిరో.. ప్రతి గడపకు పవనన్న ప్రజాబాటలో” ప్రత్యేక గీతం విడుదల
- మైపాడు గేటు సెంటర్‌లో 50వ రోజు స్మారక స్థూపం ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ
- ప్రతి సమస్యపై పోరాడుతామని, పరిష్కారం కాని సమస్యలను పవనన్న ప్రభుత్వంలో తీరుస్తామన్న కేతంరెడ్డి వినోద్ రెడ్డి




**నెల్లూరు (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 50 రోజులుగా జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 50వ రోజున మైపాడు రోడ్డు ప్రధాన దారిలో వందలాది మంది కార్యకర్తల నడుమ ఉత్సాహంగా జరిగింది. తెలంగాణ జనసైనికులు అభిమానంతో పంపిన “ఉద్యమాల ముద్దుబిడ్డ కేతంరెడ్డిరో.. ప్రతి గడపకు పవనన్న ప్రజాబాటలో” అంటూ సాగే ప్రత్యేక గీతాన్ని విడుదల చేసిన అనంతరం మైపాడు రోడ్డు చేపల మార్కెట్ నుండి మైపాడు గేటు సెంటర్ వద్దకు ర్యాలీ జరిపి 50వ రోజు స్మారక స్థూపం ఏర్పాటు చేసి జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ నియోజకవర్గం లోని 3, 4, 5 డివిజన్లలో సుమారు 12000 కుటుంబాలు ఉంటే ఒక్క కుటుంబాన్ని కూడా విస్మరించకుండా 50 రోజులుగా ప్రతి ఒక్కరి దగ్గరకి వెళ్ళి ప్రజా సమస్యల అధ్యయనం చేయడం జరిగిందన్నారు. మైపాడు రోడ్డు ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉండే సింహపురి కాలనీ, వేణుగోపాలనగర్, వెంగళరెడ్డినగర్, రాజీవ్ గాంధీ కాలనీ, జాఫర్ సాహెబ్ కాలువ కట్ట, జాకీర్ హుస్సేన్ నగర్, కిసాన్ నగర్, మధురా నగర్, సత్యనారాయణ పురం, మారుతీ నగర్, శ్రీరామ్ నగర్, బాలకృష్ణ స్టోర్ వీధి, కుందేళ్ళ ఫారం వీది, బర్మాశాల గుంట, వైకుంఠాపురం, బోడిగాడితోట, బర్మాషెల్ గుంట, అహ్మద్ నగర్, ఇలా అనేక ప్రాంతాలలో.. ఒక్కో ప్రాంతంలో ఒక్కో సమస్య ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమను తమ కుటుంబ సభ్యుని వలె ఆదరించారని, వారి అపూర్వ ఆదరణతో తమలో ఎంతో ఉత్సాహం వచ్చిందన్నారు. ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయం, అమ్మఒడిలో లోపాలు, ఫీజు రీయంబర్సుమెంట్ లో లోపాలు, అవ్వా తాతలు దివ్యాంగులు వితంతువుల పింఛన్ల సమస్యలు, అంగన్ వాడీ సిబ్బంది సమస్యలు, యువతకు జాబ్ క్యాలండర్ అని మోసం చేసిన వైనం, బర్మాషెల్ గుంట వంటి ప్రాంతాల్లో ఇళ్ళ తొలగింపు, టిడ్కో ఇళ్ళు ఆరు అంకణాల స్థలాల్లో వైసీపీ మోసాలు, అర్హులకు అందని వైనం, దేశంలో ఎక్కడా లేని కారణాలు చూపి రేషన్ కార్డులు తొలగించి పేదలను సంక్షేమ పథకాలకు దూరం చేయడం, నిరుపేదలకు ప్లాస్టిక్ బియ్యం పంపిణీ, నిత్యావసర ధరల పెరుగుదల కష్టాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఈ 50 రోజుల్లో అనేక సమస్యల అధ్యయనం జరిపామన్నారు. తమ పరిధిలో పరిష్కారమవగల సమస్యలను తామే పరిష్కరించామని, కొన్నింటిని సంబంధిత వార్డు సచివాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం అయ్యేలా చేశామని, కొన్నింటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని కేతంరెడ్డి వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలను అన్నింటినీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తున్నామని, ప్రజలందరి ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కాగానే పవనన్న ప్రభుత్వంలో ఆ సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ప్రతి ఇంటికి జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహాన్ని తీసుకెళ్తున్నామని, ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, ప్రజల ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో నెల్లూరు సిటీ గడ్డని జనసేన అడ్డాగా మారుస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఉయ్యాల ప్రవీణ్, సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు, జిల్లా నాయకులు పావుజెన్ని చంద్రశేఖర్ రెడ్డి, కాకు మురళీ రెడ్డి, ఆమంచర్ల శ్రీకాంత్, స్థానిక నాయకులు మోష, జీవన్, హుస్సేన్, సంజయ్, కుక్కా ప్రభాకర్, హేమంత్ రాయల్, కార్తీక్, జాఫర్, శ్రీకాంత్, ఈశ్వర్, సురేష్, దిలీప్, చరణ్, నాగరాజు, వీరమహిళలు శిరీషారెడ్డి, సునంద, కుసుమ, ఝాన్సీ, సుజాత, షాహీనా, రజియా తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు



**విజయనగరం, (జనస్వరం) :** జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన్యం వీరుడు, విప్లవ జ్యోతి, స్వాతంత్ర్య సమర యోధులు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా దాసన్నపేట రైతు బజారు జంక్షన్ వద్ద, అల్లూరి సీతారామరాజు సేవాసంస్థ నెలకొల్పిన సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఆ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వం తమ పరిపాలన విస్తరణలో భాగంగా కొండజాతి ప్రజలను దోచుకొనే మార్గానికి తెరలేపింది. గిరిజనుల శ్రమను, పండించిన పంటఫలాల, ప్రకృతి సిద్ధమైన ఫలసాయంపై బ్రిటిష్ వారు దోచుకొని, వారికీ స్వేచ్ఛ లేకుండా బానిసలుగా మార్చివేసిన తరుణంలో గిరిజనలకు ఆశాకిరణంగా, విప్లవ జ్యోతిఅయ్ బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసి మన బంగారు భవిష్యత్ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు), దంతులూరి రామచంద్ర రాజు, మిడతాన రవికుమార్, సారిక మురళి మోహన్, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్, చెల్లూరి ముత్యాల నాయుడు, లోపింటి కళ్యాణ్, అల్లబోయిన శివ, ముక్కై కుమార్, దువ్వి రాము, సీర కుమార్, గూడ రాజేష్, చుక్కరవి, నాని పాల్గొన్నారు.

## జనసేన పార్టీ జెండా స్థూపం ఆవిష్కరణ

**కురుపాం, (జనస్వరం) :** కురుపాం నియోజకవర్గం, గంగరాయివలస గ్రామ యువత ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండా స్థూపాన్ని జనసేనపార్టీ రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ గ్రామ ప్రజలందరినీ కలసి ఈసారి కుటుంబ సమేతంగా గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి, పవన్ కల్యాణ్‌ని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. అనంతరం కొన్ని కుటుంబాలు జనసేన పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## జనసేనపార్టీ పెన్షన్ ఇస్తుంది

### కర్నూలు జనసేన నాయకులు



**కర్నూలు (జనస్వరం) :** కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీ.సువర్ణ మ్మ (70)కు పెన్షన్‌కి అన్ని అర్హతలు ఉన్నా కూడా పింఛను రాక ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక జనసేన నాయకులు బాలు చొరవ తీసుకుని పెన్షన్ అందించేందుకు అన్ని ఆఫీసుల, అధికారుల దగ్గరకు, బడా రాజకీయ నాయకుల దగ్గరకు వెళ్ళినా ఫలితం లేకపోయింది. బాలు ఈ సమ స్యను పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జి చింతా సురేష్ బాబు దగ్గరకు తీసుకొని వెళ్ళగా జనసేన పార్టీ తరపున ప్రభుత్వం నుంచి మీకు పింఛను వచ్చే వరకు మేము అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన రూ.25 00, ముఖ్యమంత్రి తీసుకుంటున్న 1రూ జీతం కూడా కలిపి రూ 2501 పింఛను అందిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత మన పాణ్యం నియోజకవర్గంలో మొదటి పింఛను మీ నుంచే మొదలు అవుతుందని తెలియజేశారు. జనసేన రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్య దర్శి తెలుగు రాజు, జనసేన నాయకులు మంజునాథ్, బజారి, రాంబాబు, షబ్బీర్, కృష్ణ బాబు, నగేష్, శివ, చైతన్య, జనసైనికులు పాల్గొన్నారు.

## అనారోగ్య పిల్లలకు ఆర్థిక సాయం



**విజయనగరం (జనస్వరం) :** డిఆర్ వలస గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు (విద్యార్థులు) రక్తహీనత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయ నిమిత్తం వెదుల్లవలస గ్రామం తరపున రెండు, మూడు రోజుల నుండి ఫోన్ పే ద్వారా అమౌంట్ సేకరించారు. చేసిన ఆ మొత్తాన్ని బాధిత కుటుంబానికి రూ.41000 అందజేశారు. సహాయం అందించిన వెదుల్లవలస ఎంప్లాయిస్, యూత్, గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలమండ రాము నాయుడు, మన్నెపూరి శ్రావణ్ కుమార్, మన్నెపూరి గణపతి పాల్గొన్నారు.

## జనంలోకి - జనసేన ప్రజా పోరాట యాత్ర




**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన వైసీపీ పాలకులు ప్రజల ఆగ్రహానికి గురికాక ముందే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని నిర్లక్ష్యం వహిస్తే జనసేన ఆధ్వర్యంలో భారీ ఎత్తున్న ఉద్యమాలు చేపడతామన్నారు. ఎమ్మిగనూరు ఇంచార్జి రేఖగౌడ్ పిలుపు మేరకు మండల కేంద్రమైన గోనెగండ్ల పరిధిలోని బిసి కాలనీలో జనంలోకి జనసేన కార్యక్రమన్ని ఎమ్మిగనూరు జనసేన పార్టీ నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా, ఖాసీం సాహెబ్, మాలిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నో ఏళ్లుగా బిసి కాలనీ వాసులు సిసి రోడ్లు, డ్రైనేజి సమస్యలు ఎదుర్కుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం విధుల్లో తిరిగి హామీలు ఇచ్చిన పాలకులు కార్యాలయాలకు పరిమితం అయ్యారని పాలకులకు ఎన్నికల ముందు కనిపించిన సమస్యలు గెలిచిన తరువాత కనపడటం లేదా అని ప్రశ్నించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం నిత్యం ప్రజల్లో వుంటూ జనంలోకి జనసేన కార్యక్రమం ద్వారా జనసేన పార్టీ చేస్తున్న ప్రజాపోరాట యాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని హెచ్చరించారు. గాజులదిన్నె జలాశయంలో భూములు కోల్పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని గోనెగండ్ల మండల ప్రజలకు జలాశయం నుంచి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించేందుకు పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ నాయకులు మాబాష, రవి కుమార్, అలీ బాషా, మహబూబ్ బాషా, రంగస్వామి, మధు, పాల్గొన్నారు,

## ఎచ్చెర్ల నియోజకవర్గంలో క్రికెట్ పోటీలు



**ఎచ్చెర్ల (జనస్వరం) :** ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జిల్లా స్థాయిలో లావేరు మండలంలో గల తాళ్ళవలస పంచాయితి జనసేన యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో తాళ్ళవలస టీమ్ విజేతగా నిలిచింది. రన్నర్‌గా రణస్థలం టీమ్ నిలిచింది. ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు కాంతిశ్రీ విజేతకి ఒక క్రికెట్ కిట్‌ను బహుమతిగా అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన రణస్థలం క్రికెట్ టీమ్‌కు రూ.15000లు బహుమతిగా అందజేశారు. అలాగే బొంతు నారా యణరావు, మీసాల పెంటం నాయుడు పాటు ఇతర జనసైనుకులతో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. బెస్ట్ బౌలర్ అండ్ మాన్ ఆఫ్ ద సీరీస్‌గా రాము నిలిచాడు. బెస్ట్ బ్యాట్స్మెన్‌గా రమణ నిలిచారు. ఈ కార్యక్రమానికి అలాగే ఈ కార్యక్రమంలో లావేరు మండల నాయకులు బర్నాల దుర్గారావు, రాజా రమేష్, సర్పంచ్ అభ్యర్థి నడుపూరి శంకర్, కొల రాజేష్, జాన్, సత్యారావు, నీలం నాయుడు, నాయుడు, వెంకీ, పవన్, గౌతమ్ కోటి,లక్ష్మణ్, భాస్కర్, శంకర్ జనసైనికులు పాల్గొన్నారు.

## మన బతుకులు మార్చడానికి వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్



**విజయనగరం (జనస్వరం) :** పల్లె పల్లెకు జనసేన పార్టీ కార్యక్రమంలో భాగంగా పదిహేనువ రోజు మంగళవారం గజపతినగరం నియోజకవర్గం, ఓంపల్లి గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ పర్యటించారు. ప్రతీ ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలతో కూడియున్న కరపత్రాలను పంచుతూ ప్రజలందరికి అధికారంలో లేకపోయినా పవన్ కళ్యాణ్ ప్రజలకు చేస్తున్న రైతు భరోసా సాయం, ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజావాణి కోసం మొదలగు సేవలను ప్రజలకు వివరించారు. ఓంపల్లి గ్రామస్తులు బొట్లు పెట్టి, హారతులతో జనసేన నాయకులకు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నాయకులు సురేష్ మాట్లాడుతూ మన బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చడానికి వచ్చిన నిస్వార్థ ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఎప్పుడు ఎలక్షన్లు వచ్చినా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో ఈసారి నిజాయితీతో పార్టీ పెట్టిన జనసేన అభ్యార్థులకు వేసి గెలిపించిమని అభ్యర్థిస్తున్నామని, ఖచ్చితంగా రాష్ట్రంలో జెండా మారితే సామాన్యుల బతుకులు మారడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహన రావు, మిడతాన రవికుమార్,పండు, శ్రీను, హరీష్ నానీ,చలం, లండ గౌరీ నాయుడు, రవీంద్ర, కె. తిరుపతి రావు, వాకాడ రమేష్, బాలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలోకి మహిళల చేరికలు



**నెల్లూరు (జనస్వరం) :** జనసేన పార్టీ నెల్లూరు జిల్లా మహిళా నాయకులు కోలా విజయలక్ష్మి, పసుపులేటి సుకన్య ఆధ్వర్యంలో పలువురు మహిళలు జనసేన పార్టీలోకి చేరారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వారితో మాట్లాడుతూ పార్టీలో మహిళా కార్యకర్తలు పాత్ర ముఖ్యమైనదన్నారు. కుటుంబ బాధ్యతలను ఎంతో చాకచక్యంగా నిర్వహించగలిగిన మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన ఆవశ్యకత ఉందని తెలియజేశారు. రానున్న జనసేన కమిటీలలో కీలక బాధ్యతలు కేటాయించనున్నామనీ, ప్రతి గడపకి పార్టీ సిద్ధాంతాలను, అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి గడపకు చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కృష్ణ పెన్నా మహిళా ప్రాంతీయ కమిటీ అధ్యక్షురాలు విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి పసుపులేటి సుకన్య, పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ చార్జీలు పెంపు సరికాదు

**శృంగవరపుకోట (జనస్వరం) :** ఆర్టీసీ చార్జీలు పెంపునకు నిరసిస్తూ శృంగవరపుకోట నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల నెత్తిపై పడిన పెను భారాన్ని వ్యతిరేకంగా ప్రభుత్వం నిర్ణయాన్ని ఖండిస్తూ చార్జీలు పెంపును తగ్గించాలన్నారు. కొన్ని నెల్లల వ్యవధిలోనే ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్యుడిపై అధిక భారాన్ని మోపిన ఘనత రాష్ట్ర ప్రభుత్వాన్నిదే అని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ రేట్లును తగ్గిస్తుంటే ఒకవైపు డీజిల్ పెట్రోల్ రేట్లును తగ్గించకుండా ఆర్టీసీ చార్జీలను పెంచడం ఏంటి అని ప్రశ్నించారు. సమయం సందర్భం లేకుండా ఆర్టీసీ చార్జీలు పెంచడం ఏమాత్రం సమంజసం కాదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రయాణికున్ని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ చార్జీలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.




# డొనేషన్లు ఇస్తానంటే మూలవిరాట్‌ను కూడా తీసుకువెళ్తారా?

**- ఇది దేవాదాయ శాఖ? లేక దోచుకునే శాఖ ?**
**- జనసేనపార్టీ అమ్మవారి ధార్మిక సేవా మండలి**



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో అమ్మవారి ధార్మిక సేవా మండలి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో అమ్మవారి ధార్మిక సేవా మండలి సభ్యులు నారం శెట్టి కూర్మారావ్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా చూస్తున్న దేవాదాయ శాఖలో అనగా దారుణాలు జరుగుతున్నాయని, అమ్మవారి గుడిలో ప్రధాన అర్చకులు అమ్మ వారి ఆభరణాలు తీసుకొని అమెరికా వెళ్లి అక్కడ పూజా కార్యక్రమలు నిర్వహించి అక్కడ డొనేషన్ లు కలెక్ట్ చేశారని, డొనేషన్ లు ఇస్తానంటే మూలవిరాట్ ను కూడా తీసుకువెళ్తారా అని? డొనేషన్ లుగా వచ్చిన డబ్బులు అమ్మ వారి ఖాతాలో ఎందుకు జమ చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరి జేబులోకి వెళ్లాయో ఈఓ, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సమాధానం చెప్పాలని, గత మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావుకి, మంత్రి కొట్టు సత్యనారాయణకి పెద్ద తేడా ఏమీ లేదని, ఆయనలాగే ఈయన అక్రమాలను, అరాచాకలను ప్రోత్సహిస్తున్నారని, గతంలో జరిగిన మూడు సింహాల దొంగలను ఎందుకు పట్టుకోవటం లేదని, వారిపైన అంత ప్రేమ ఎందుకో కొత్త మంత్రి సమాధానం చెప్పాలన్నారు. అనంతరం సభ్యురాలు నిట్ల ఉమామహేశ్వరి మాట్లాడుతూ వెల్లంపల్లి శ్రీనివాస రావు గత దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మూడు సింహాలు పోయాయని, అలాగే అమ్మవారి గుడిలో ఎన్నో దారుణాలు జరిగాయని, ప్రస్తుతం మంత్రి కొట్టా సత్యనారాయణ హయాంలో కూడా అమ్మవారి గుడిపై దారుణాలు జరుగుతున్నాయని, అసలు అమ్మవారు నగలను విదేశాలు ఎందుకు పంపించారో సమాధానం చెప్పాలని, అమ్మవారి నగలను సముద్రాల దాటించే సముద్రాలు దాటించడం అంటే భక్తుల మనోభావాలతో ఆడ్డుకోవడమేనని, అమ్మవారి నగలు విదేశాలు తీసుకెళ్లడంలో ప్రధానార్చకులు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కయ్యారని విదేశాలలో సుమారుగా రెండు లక్షల డాలర్లు వచ్చాయని, ఇండియన్ కరెన్సీ ప్రకారం సుమారు కోటిన రూపాయలు అని, ఈ మొత్తం విరాళాలు దారి మళ్లించారని, అమ్మ వారి ఖాతాలో విరాళాలు జమ కాలేదని, విరాళాలలో ఎవరి వాటా ఎంతో దేవాదాయ శాఖ మంత్రి, ఈవో సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుతం మంత్రి గతంలో జరిగిన మూడు సింహాల ఘటనపై దొంగల్ని పట్టుకోవాలని, గతంలో దేవాదాయ శాఖలో, అమ్మవారి గుడిలో జరిగిన అవకతవకల పైన దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. మరొక సభ్యురాలు శానంపూడి బివెల్‌కె శిరీష మాట్లాడుతూ అమ్మవారి దేవాలయాన్ని అక్రమాలకు నిలయంగా మార్చేస్తున్నారని, అమ్మవారిని ప్రతిష్టను దిగజారుస్తున్నారని, ఈ రాష్ట్రంలో దేవాదాయ శాఖ దేవదాయ శాఖ లాగా లేదని దోచుకునే శాఖ లాగా మారిపోయిందని, ప్రభుత్వంలో పాలయాలపై దాడులు, దారుణాలు తప్ప అభివృద్ధి లేదని, మూడు సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం దేవాలయాలపై దాడి చేసిన వ్యక్తులపై ఒక్కరంటే ఒక్కరిపైనైనా చర్యలు తీసుకోలేదని, ఈ ప్రభుత్వంలో దేవాలయాలకు రక్షణ కొరవైందని, మంత్రులు మారుతున్నారు కానీ దేవాలయాలు అభివృద్ధి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన సంఘటనలు పైన ప్రస్తుతం జరుగుతున్న సంఘటన పైన మంత్రి కొట్టు సత్యనారాయణ తగు చర్యలు తీసుకోకపోతే గత మంత్రి లాగే మీరు కూడా అసమర్థమంత్రిగా మిగిలిపోతారని హెచ్చరించారు. అమ్మవారి ధార్మిక సేవా మండలి సభ్యులు బుద్ధాన ప్రసాద్, రేవడి రమాదేవి, అడ్డగిరి పుల్లారావు పాల్గొన్నారు.

## బిల్లమడ గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం




**పార్వతీపురం (జనస్వరం) :** పాలకొండ నియోజకవర్గం భామిని మండలం బిల్లమడ గ్రామ జనసైనికులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. జనసైనికులకు క్రియాశీలక సభ్యులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న క్రియాశీలక సభ్యుత్యం ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ విజయం కోసం పని చేయాలని, అలాగే ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కారం దిశగా అడుగులు వేయాలని తెలియజేశారు. గ్రామంలో పవన్ కళ్యాణ్ మనోగతాన్ని చదివి వినిపించాలని తెలిపారు. రాబోయే రోజుల్లో మండలంలో పార్టీ పరంగా ఎలాంటి కార్యక్రమాలు చేయాలి, ప్రజలకు ఏ విధంగా చేరువుగా అవ్వాలనే అంశాలపై మాట్లాడారు. అలానే రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వ స్థాపించడానికి క్రియాశీలక సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిరణ్, శ్రీనివాసరావు, మహేష్, దీపక్ కళ్యాణ్, జనసైనికులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల గోడు వినిపించదా..?

### జనసేన నాయకులు భరత్

**నెల్లూరు (జనస్వరం) :** యువత చదువుకుని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా తిరుగుతున్నారని జిల్లా నాయకులు భరత్ అన్నారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకి సబ్సిడీ లోన్ లు, పారిశ్రామిక వేత్తల కింద లోన్ లు, ప్రోత్సాహకాలు సరిగా ఇవ్వడం లేదని అందువల్ల యువత విదేశాలకు వలస పోతున్నారని ధ్వజమెత్తారు. ఎంబీఏ చదివిన వారు కూడా టీ కొట్టులు, పండ్ల దుకాణాలు పెట్టుకుని గిట్టుబాటు కాక అప్పులు పాలు అవుతున్నారన్నారు. ఈ దయనీయ పరిస్థితిని ఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గత ఈ ప్రభుత్వాలు నిరుద్యోగులను నిర్లక్ష్యం చేశాయన్నారు. నిరుద్యోగులని ఓటు బ్యాంక్‌గానే చూస్తున్నారు తప్ప వారి సమస్యలకు పరిష్కారం చూపడం లేదన్నారు. జనసేనకి అవకాశం అందిస్తే నిరుద్యోగులకు వ్యాపారవకాశాలని కల్పిస్తామన్నారు.




## ఘనంగా వంగవీటి రంగా జయంతి వేడుకలు





**విజయవాడ, (జనస్వరం) :** వంగవీటి మోహన్ రంగా 75వ జయంతి కార్యక్ర మాల్లో జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జ్ పోతిన వెంకట మహేష్ పాల్గొన్నారు. బందర్ రోడ్ వంగవీటి రాధా కృష్ణతో కలిసి రంగా కాంస్య విగ్రహానికి నివాళులర్పిం చారు. అనంతరం మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ విప్లవం నా హక్కని అల్లూరి సీతారామరాజు నినాధించినట్లు, పోరాటం నా ఊపిరి అని నినాదం ఇచ్చిన వ్యక్తి వంగవీటి మోహన్ రంగా అని కొనియాడారు. పేద, సామాన్య వర్గాల హక్కుల కోసం అభివృద్ధి కోసం నిరంతరం పోరాడారని తెలియజేశారు. చిన్న జిల్లాల ఏర్పాటులో భాగంగా రంగా పేరుని ఒక జిల్లాకు ఏర్పాటు చేయా లని ప్రభుత్వాన్ని రాష్ట్రవ్యాప్తంగా రంగా అభిమానులు కోరితే ఆ డిమాండ్ ను జగన్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని తెలిపారు. వైసీపీలో ఉన్న నాయకులు ఈ డిమాండ్‌ను జగన్‌తో ఒప్పించడంలో వైఫల్యం చెందారని అందువల్ల వారికి రంగాకి నివాళులర్పించిన అర్హత లేదన్నారు. రాబోయే రోజుల్లో రంగా ఆశయ సాధన కోసం రాధా రంగా మిత్రమండలి, రాధా కృష్ణ అభిమానులు బలంగా పని చేయాలని, రాబోయే రోజుల్లో రాధాకృష్ణ ఏ పిలుపుయిస్తే ఆ పిలుపుకు అనుగుణంగా అందరూ కలసికట్టుగా పనిచేయాలని తెలియజేశారు. మొదటి గా పశ్చిమ నియోజకవర్గంలో 44వ డివిజన్ అధ్యక్షులు మల్లె విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యాధరపురం, చెరువు సెంటర్లో వంగవీటి మోహన రంగా విగ్ర హానికి బొమ్ము. రాంబాబు, పొట్నూరు శ్రీనివాసరావు, నల్లబెల్లి కనకరావు, కాపు.వడ్డీ వెంకట్, కార్తిక్, అనంత్, స్టాలిన్ శంకర్ లతో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు వందల మందికి స్వీట్లు మామిడి పండ్లు పంపిణీ చేశారు. అలాగే వన్ టౌన్ బ్రాహ్మణ వీధిలో పోలిశెట్టి శివ ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా చిత్రపటానికి మైలవరపు కొండలరావు, నల్లబెల్లి కనకారావు, పల్లంటి.గంగాధర్, అంజిబాబు, గణప.రాము, వెన్న శివ శంకర్, తోతడి భరత్, కొరగంజి రమణ, తమ్మిన రఘు, మూర్తి తదితరులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం విద్యార్థు లకు పలకలు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు. తదనంతరం భవానిపురం కుమ్మరిపాలెం సెంటర్ వద్ద ఏలూరు సాయి శర్మ ఆధ్వర్యంలో రంగా చిత్రపటా నికి తమ్మిన. లీలా కర్ణాకర్, కంది రాజా, తోట.కోటి, స్టాలిన్ శంకర్ మల్లెపువ్వు విజయలక్ష్మి తదితరులతో కలిసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి పేదలకు స్వీట్లు పంపిణీ చేశారు.

# హాస్టల్‌లో సరైన వసతులు లేవు ?

**- అబద్దాలతో పబ్బం గడుపుతున్న జగన్ ప్రభుత్వం**

**- జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్**



**విజయవాడ, (జనస్వరం) :** సాయిరాం సెంటర్ లంబాడి పేట వద్ద గల సాంఘిక సంక్షేమ హాస్టల్ ను జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ సందర్శించారు. హాస్టల్ లో ఉన్న వసతులపై విద్యార్థులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉదయాన్నే వంట చేసి టేబుల్ మీద ఉంచిన ఆహారాన్ని మహేష్ రుచి చూడగా కిచిడి చప్పగా ఉందని, తెల్ల అన్నం రేషన్ డిపో లో ఇచ్చే బియ్యం కన్నా చాలా నాశిరకంగా ఉండే బియ్యం తో అన్నం వండరని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాసిరకం అన్నం పెడుతూ జగన్ ప్రభుత్వం బయట అబద్ధాలు అవాస్తవాలు ప్రచారం చేసుకుంటుదన్నారు. విద్యార్థులతో కలిసి హాస్టల్ మొత్తం కలియతిరిగి వసతులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ చాలా అధ్వానంగా ఉందని, బాత్రూంలు అందుబాటులో లేవని, కుళాయిలు సరిగ్గా పనిచేయడం లేదని, మురుగు కాలువలో నీరు డ్రైనేజీ లో కలవకపోవడం వల్ల దోమలు తీవ్రంగా ఉంటున్నాయని, హాస్టల్లో లో ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదని, మంచి నీటి కుళాయి లేకపోవడం వల్ల బయటి నుంచి మంచి నీరు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందని, కామన్ మెనూలో ఉన్న ఆహారం అరకొరగానే అందుతున్నాయని అందువల్ల కడుపునిండక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఆట పరికరాలు కూడా అందుబాటులో లేవని విద్యార్థులు మహేష్ కి తెలియజేశారు. విద్యా దీవెన వసతి దీవెన అసలు ఎందుకు ఇస్తున్నారో అర్థం కావడం లేదని విద్యార్థులు ఖాతాకు డబ్బులు జమ చేస్తూ తిరిగి వారి దగ్గర నుంచి కళాశాల యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయని దీనివల్ల ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని విద్యార్థులు మహేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ హాస్టల్ నిర్వహణలో వార్డెన్ నిర్లక్ష్య వైఖరిని చాలా స్పష్టంగా కనబడుతుందని, విద్యార్థుల భవిష్యత్తో చెలగాటం హక్కు ఎవరికీ లేదని, కూతవేటు దూరంలో నివాసం ఉండే మేయర్ భాగ్యలక్ష్మి ఇక్కడ వసతులను పరిశీలించకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని, స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గడప గడపకు అంటూ ప్రచార ఆర్భాటం చేసుకుంటున్నారు గానీ నియోజకవర్గంలో ఒక్క సమస్య కూడా పరిష్కరించడం లేదని, వారం రోజుల్లో హాస్టల్ లోని సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే హాస్టల్లో వసతులు మెరుగుపర్చాలని మహేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు బుద్ధన ప్రసాద్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రణాళిక : యుగంధర్ పొన్న



**చిత్తూరు (జనస్వరం) :** కార్వేటినగరం మండల కేంద్రంలో గంగాధర నెల్లూరు మండలంలోని జనసైనికులు ఇంచార్జ్ యుగంధర్ పొన్నను కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ వచ్చే రోజుల్లో గ్రామీణ ప్రజలకు అండగా నిలబడేది యువతేనని ఉద్భోదించారు. గంగాధర నెల్లూరులో పార్టీని అంతర్గతంగా అభివృద్ధి చేసి, రాజకీయ ప్రక్షాళనకు నాంది పలకాలని యువతను ఉద్దేశించి మాట్లాడారు. ముప్పై రెండు గ్రామ పంచాయతీలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ పిలువునిచ్చారు. ప్రణాళికా బద్దంగా పనిచేయాలని, క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. రాజకీయంలో సహనం ఓర్పు అత్యవసరమని తెలియజేసారు. మండల ప్రజల కోసం, వారి సమస్యల్లో అండగా నిలబడడం కోసం మేము త్యాగం చేయడానికైనా సిద్దమేనని జనసైనికులు తెలపడం గమనార్హం. భవిష్యత్ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రమేనని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ పొన్నను దుశ్శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, గంగాధర నెల్లూరు మండల నాయకులు రాజేష్, రాజేష్, దేవా జనసైనికులు అరుణ్, సుధీర్, రఘు, ఉదయ్, రూబన్, అజిత్ కుమార్, తరుణ్, పూర్ణ, అపీల్ కుమార్ ఉన్నారు.

## భట్లపాలికలో ఆత్మీయ సమావేశం

**రామచంద్రపురం (జనస్వరం) :** నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, గంగవరం మండలం అధ్యక్షులు చిర్రా రాజకుమార్ కలిసి గంగవరం మండలం భట్లపాలిక గ్రామం వెళ్లి గ్రామ కమిటీని వేశారు. భట్లపాలిక గ్రామ అధ్యక్షులుగా గెద్దం శ్రీనివాస్ నిర్ణయిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్రియాశీలక కార్యకర్తలకు ఏర్పాటు చేసిన యాక్సిడెంటల్ భీమా 5,00,000 రూపాయల కిట్లను అందజేశారు. జనసేన పార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమం తదనంతరం రంగా జయంతి సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సంపత్, ఏరుపల్లి ఎంపీటీసీ సాక్షి శివకృష్ణ కుమార్, భట్లపాలిక గ్రామ జనసేన నాయకులు గురుమల్ల క్రిష్ణ, వంశీ, జనసైనికులు పాల్గొన్నారు.



## మతకామూడిలో మన ఇల్లు - మన జనసేన కార్యక్రమం



**సూళ్లూరుపేట (జనస్వరం) :** మతకామూడి పంచాయతీలో జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ ఆధ్వర్యంలో మన ఇల్లు - మన జనసేన కార్యక్రమం మొదలుపెట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబాన్ని కలుస్తూ పాలనలో మార్పు రావాలని కోరుతున్నానన్నారు. జనసేన పార్టీకి ఓట్లు వేసి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని 2024లో ముఖ్యమంత్రిని చేయవలసిందిగా గ్రామ ప్రజలను కోరారు. పవన్ కళ్యాణ్  ఆశయాలను, జనసేనపార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మురళి కృష్ణా రెడ్డి,  జనసైనికులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి




**మంగళగిరి, (జనస్వరం) :** స్వతంత్ర సమరయోధులు, నవభారత సమాజ నిర్మాత, భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ్ శేఖర్, మంగళగిరి – తాడేపల్లి జనసేన పార్టీ కోఆర్డినేటర్ మునగపాటి వెంకట మారుతీ రావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు షేక్ కైరుల్లా, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు శెట్టి రామకృష్ణ, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, జనసేన పార్టీ గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, మంగళగిరి నియోజకవర్గం సీనియర్ నాయకులు సుందరయ్య, సీనియర్ నాయకులు నారాయణ ఎం, జొన్నాదుల పవన్ కుమార్, షేక్ వజీర్ భాష, బేతపూడి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం



**కైకలూరు (జనస్వరం) :** నియోజకవర్గం ముదినేపల్లి మండలంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రేడ్డి రామకృష్ణ విచ్చేసారు. ముదినేపల్లి సెంటర్ నుండి భారీ ర్యాలీగా బండ్రేడ్డి రామ్‌కు స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్రగా గురజ రోడ్ లోని ప్రభుత్వ కళాశాల దగ్గర ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయానికి భారీ జనసమూహంతో వెళ్లారు. వేదపండితుల మధ్య కార్యాలయాన్ని ప్రారంభించారు. రామ్ మాట్లడుతూ కైకలూరు నియోజకవర్గంలో ముదినేపల్లి మండలం ఎంతో ప్రతిష్టత్మాకమైన మండలమని, వీరు చేస్తున్న సేవ కార్యక్రమాలు, ప్రజల్లోకి జనసేన పార్టీ తీసుకుని వెళ్ళాలి అని ఆలోచన బలంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో కైకలూరు నియోజకవర్గం కచ్చితంగా జనసేన పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు(వెంకయ్య) మాట్లడుతూ మన మండలంకి తను, జనసేన పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఈ కార్యాలయం మాకోసం కాదు, ప్రజా సమస్యలు తెలుసుకోడానికి, ప్రజలకు మరింత అందుబాటులో ఉండడానికే అని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీ యొక్క సమస్యలు తప్పకుండా పార్టీ కార్యాలయంలో తెలియజేయాలని కోరారు. రాబోయే ఎలక్షన్లో ఒక్కసారి పవన్ కళ్యాణ్ కి ఓటు వేసి ఆయనని కూడా చూడాలని తెలిపారు. అనంతరం మహిళలందరికి చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన



**మాడుగుల (జనస్వరం) :** నియోజకవర్గంలోని పొన్నావో లో గ్రామం, ఒంటి మామిడి పాలెం గ్రామంలో సుమారు 165 గడపలకు జనసేన పార్టీ గుర్తు అయిన గాజు గ్లాస్ ఇచ్చి ప్రజలకు జనసేన పార్టీ సిద్ధాంతాలు మరియు ప్రభు త్వ వైఫల్యాలను జనాలకి వివరించారు. జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్దాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజ ల్లోకి బలంగా తీసుకెళ్లాలని కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రధాన సమస్య విద్యుత్తు చార్జీలు పెంపు కోసం వారు పడుతున్న ఇబ్బందులు చెప్పుకున్నారు. గడ్డం అచ్చిబాబు ఇటీవలే కర్ల మిల్లులో చెయ్యి పడి వికలాంగ పెన్షన్ రావటం లేదని వారి సమస్యను తెలియజేశారు. జనసేన తరఫున సంబంధిత అధికారు లతో, సిబ్బందితో మాట్లాడి వారికి పెన్షన్ వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు.

## జనసైనికులకు అండగా పవన్ కళ్యాణ్

### జనసేన నాయకులు యు.పి.రాజు

**రాజాం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సంతకవిటి మండల జనసేన పార్టీ నాయకులు గొర్లె గోవిందరావు ఆధ్వర్యంలో సంతకవిటి మండలం పొనుగిటివలస గ్రామంలో నియోజకవర్గం నాయకులు యు.పి.రాజు చేతులు మీదగా క్రియాశీలక సభ్యత్వ తీసుకున్నవారికి ప్రమాద బీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యు.పి.రాజు మాట్లాడుతూ ఇంతవరకు ఏ పార్టీ పెట్టని విధంగా సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షల ప్రమాద భీమా పెట్టిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. జనసైనికులకు ఎప్పుడు పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని ప్రతి జన సైనికుడు పార్టీ బలోపేతం దిశగా పనిచేస్తూ పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజాం మండలం జడ్పీటీసీ అభ్యర్థి సైడలా జగదేశ్వరరావు, అనుదీప్, ఈశ్వర్ రావు, మహేష్, క్రియాశీలక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వందలాది మందికి పవనన్న అన్నం బండి




**కావలి (జనస్వరం) :** కావలి నియోజకవర్గంలో రోజూ నిత్యం వందలాది మందికి "పవనన్న అన్నం బండి" ద్వారా ఆకలిని తీరుస్తున్నారు జనసేన నాయకులు సిద్ధూ. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా మంది పేదవాళ్ళు ఆకలితో అలమటిస్తున్నారని, అలాంటి వారి కోసం జనసేన పార్టీ ద్వారా ఆకలిని తీరుస్తున్నానన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పేదల ఆకలి తీర్చేందుకు ఆంధ్రుల అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరు మీదుగా ఆహార శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. అలాగే జనసేన పార్టీ మ్యానిఫెస్టోలో డొక్కా సీతమ్మ పేరు మీదుగా క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామని హామీ కూడా ఇచ్చామన్నారు. గత పాలకులు అన్న క్యాంటీన్ల పేరు మీదుగా పేదలకు భోజన సౌకర్యాలను కల్పించారని, అయితే ఆ ఆ పథకంలో అక్రమాలు జరిగాయని చెబుతూ వైసీపీ ప్రభుత్వం ఆ పథకాన్ని తీసేయడం దారుణమన్నారు. ఏవైనా అక్రమాలు జరిగి ఉంటే విచారణ జరిపి వారి మీద చర్యలు తీసుకోవాలని కోరారు. అంతే కానీ పేదలకు భోజన సౌకర్యాన్ని నిలిపివేయడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోందన్నారు. గతంలో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ ఉంటూ ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తూ ఉండేవాడినని, ఆ తర్వాత పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించాక, పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీ బలోపేతం కృషి చేస్తూ నియోజకవర్గంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నిస్తూ పోరాడేవాడినన్నారు. 2019 ఎన్నికల్లో ఒక అజ్ఞాత వ్యక్తి జనసేనపార్టీ ఎన్నికల్లో పోటీ చేసి చివరికి వేరే పార్టీకి మారినా, నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానన్నారు. పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళేందుకు "యువతా మేలుకో" కార్యక్రమం చేపట్టమన్నారు. నియోజకవర్గంలో ఉండే ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి చాలా పేద వాళ్ళు వైద్యం చేయించుకోవడానికి వస్తుంటారు. బయట హొటళ్లలో తినాలంటే అధిక ధరలు ఉన్నాయన్నారు. అందుకే వారి కోసం జనసేన పార్టీ తరుపున "డొక్కా సీతమ్మ" పేరు మీదుగా పవనన్న అన్నం బండి ద్వారా నిత్యం వందలాది మందికి భోజనాన్ని అందిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరింత విస్తరిస్తామన్నారు. ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని పేదలకు అన్నం అందించే ఆహార పథకాన్ని అందించాలని కోరుతున్నానన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

**కడప (జనస్వరం) :** ప్రైవేట్ స్కూల్స్ అధిక ఫీజులు వసూలు చేస్తున్న సందర్భంగా చర్యలు తీసుకోవాలని డిఈఓ దేవరాజ్ కు జనసేన నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని అరికట్టాలని ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్స్ వసూళ్ల గురించి ఒక సర్క్యులేషన్ ఇవ్వమని జనసేన పార్టీ విన్నవించుకుందని జనసేన నాయకులు అన్నారు. దీనికి స్పందించిన డిఈఓ ప్రైవేట్ స్కూల్స్‌పై సర్క్యులేషన్ జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు కోనేటి హరి రాయల్, సిద్దవటం మండల ఇన్చార్జి కొట్టే రాజేష్, కడప జనసేన నాయకుడు బోర్ రెడ్డి, నాగేంద్ర, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## బ్లడ్ డొనేట్ కిట్స్, ఫ్రూట్స్ పంపిణీ




**కదిరి (జనస్వరం) :** కదిరి నియోజకవర్గ జనసేన నాయకులు, చిరంజీవి యువత సభ్యులు మాట్లాడుతూ మనకి ప్రాణం పోసిన ఆ భగవంతుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి మరొకరికి ప్రాణాలు పోసే అవకాశం కల్పించాడని అదే రక్తదానం అని అన్నారు. ఏ దానం చేయాలన్నా అది విద్యా, విజ్ఞానం, డబ్బుతో ముడిపడి ఉంది. కానీ ఒక రక్తదానమే ఓ మంచి మనసుతో ముడిపడి ఉందన్నారు. పద్మభూషణ్ డాక్టర్. మెగాస్టార్ చిరంజీవి మాటలను స్ఫూర్తిగా తీసుకొని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తదానం చేస్తూ సహాయ సహాకారంగా నిలుస్తున్నామన్నారు. చిరంజీవి ముందస్తు 50రోజుల పుట్టిన రోజు వేడుకలలో భాగంగా కదిరి ప్రభుత్వ హాస్పిటల్ నందు ఉన్న రక్తనిధికి స్ట్రెస్ బాల్స్, ఫ్రూటిలు, ప్లాస్టర్స్‌ను రామ్ చరణ్ యువ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో హాస్పిటల్ సూపరిడెంట్ హుస్సేన్‌కు అందించారు. హుస్సేన్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్న మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని, ఆయన స్ఫూర్తితో ఎంతో మంది అభిమానులు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చెయ్యడానికి ముందుకు వస్తున్నారన్నారు. ఈ క్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు ముందుకు వచ్చి రక్తనిధికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో కూడా చిరంజీవి ,పవన్ కళ్యాణ్, రామ్ చరణ్ పుట్టిన రోజుల సందర్భంగా కూడా బ్లడ్ క్యాంప్లు ఏర్పాటు చేసి రక్తదానం చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువ ఫౌండేషన్ అధ్యక్షులు మనోహర్, జిల్లా జనసేన కార్యక్రమముల కార్యదర్శి కూటాల లక్ష్మణ్, తదితర అభిమానులు పాల్గొన్నారు.

## బతుకులు మార్చడానికి వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్

### జనసేన నాయకులు మర్రాపు సురేష్

**గజపతినగరం, (జనస్వరం) :** పల్లె పల్లెకు జనసేనపార్టీ కార్యక్రమంలో భాగంగా దత్తిరాజేరు మండలం, సరైవలస గ్రామంలో జనసేనపార్టీ సీనియర్ నాయకులు మర్రాపు సురేష్ పర్యటించారు. ప్రతీ ఇంటింటికి వెళ్లి జనసేన సిద్ధాంతాలతో కూడియున్న కరపత్రాలను పంచుతూ ప్రజలందరికి అధికారంలో లేకపోయినా పవన్ కళ్యాణ్ ప్రజలకు చేస్తున్న రైతు భరోసా సాయం, ప్రజల సమస్యలు తీర్చడానికి ప్రజావాణి కోసం మొదలగు సేవలను ప్రజలకు వివరించారు. గ్రామస్తులు బొట్లు పెట్టి, హారతులతో జనసేన నాయకులకు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా నాయకులు సురేష్ మాట్లాడుతూ మన బడుగు బలహీన వర్గాల జీవితాలను మార్చడానికి వచ్చిన నిస్వార్థ ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో ఈసారి నిజాయితీతో పార్టీ పెట్టిన జనసేన అభ్యర్థులకు వేసి గెలిపించిమని అభ్యర్థిస్తున్నామని, ఖచ్చితంగా రాష్ట్రంలో జెండా మారితే సామాన్యుల బతుకులు మారడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మిడతాన రవికుమార్, అప్పారావు, తిరుపతి, పండు, శ్రీను, హరీష్ నానీ, చలం తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజి సమస్యలను పరిష్కరించండి

### జనసేన నాయకులు డాక్టర్ యుగంధర్ పొన్న



**వెదురుకుప్పం, (జనస్వరం) :** వెదురుకుప్పం మండలం, ఆళ్ల మడుగు పంచాయతీ, వడ్డిండ్లు గ్రామం సమస్యల వలయంలో ఉన్నదని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ యుగంధర్ పొన్న ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజి సమస్యనుండి వడ్డీ ఇండ్ల వాసులకు విముక్తి కల్పిస్తారా? అని ప్రశ్నించారు. ఆక్రమణకు గురైన స్మశాన వాటికను సర్వే చేసి మార్గం సుగమం చేస్తారా లేదా అని రెవిన్యూ అధికారులకు తెలియజేసారు. అసలు గ్రామంలో గ్రామ కంఠం ఎంత ఉంది? అని లెక్క తేల్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడలేరా? అని దుయ్య బట్టారు. అసలే ఆళ్ల మడుగు అందులో అనేక అవస్థలు అని, దానిని చక్క దిద్దాల్సిన ఆవశ్యకత ఉందని, గ్రామాల్లో ప్రశాంత మైన వాతావరణం ప్రస్తుతం లేదని, వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి మనుష్యుల మధ్య అంతరాయం, గ్రామాల మధ్య మనస్పర్థలు, కుటుంబాల మధ్య అంతరాలు ఏర్పడి సస్య శ్యామలంగా ఏర్పాటు కావాల్సిన గ్రామాలు అభివృద్ధికి నోచుకోక అవస్థలుపడుతున్నారని ఆవేదన చెందారు. గ్రామంలో ఉన్న మొత్తం ప్రభుత్వ భూమిని సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా స్పందించి సమస్యకు సామరస్య పూర్వక పరిష్కారం చూపుతారా? లేదా అని రెవిన్యూ అధికారాలను కోరారు. స్పందించని పక్షంలో పెద్ద ఎత్తున మండల తహసీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా చేస్తానని హెచ్చరించారు. మండల గౌరవ అధ్యక్షులు నలిపి రెడ్డి మధు, ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రవాణా రంగాన్ని ఆదుకోండి

### జనసేన నాయకులు రాష్ట్ర కార్యదర్శి శివదత్



**విజయవాడ (జనస్వరం) :** రవాణా రంగం కుదేలు, రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పెంచిన టాక్స్ వెంటనే తగ్గించాలని జై ఇండియన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముస్తఫా అంబేద్కర్ అధ్వర్యంలో జరిగిన మీడియా సమవేశానికి ముఖ్య అతిథిగా జనసేన రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ పోర్ట్ రంగంలో ప్రభుత్వం టాక్స్ రూపంలో అత్యధికంగా భారం మోపి లారీ ఓనర్స్ ఆత్మహత్యలకు పాల్పడే స్థితికి ప్రభుత్వం దిగజారిందని ఆవేదన వ్యక్త పరిచారు. వెంటనే టాక్స్ ను తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి ట్రాన్స్ పోర్ట్ ద్వారా ధాన్యం తీసుకురావడానికి అనుమతులు ఇవ్వాలని, ఆంధ్ర తెలంగాణా సింగిల్ పర్మిట్ జిఓ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మద్దిపాడు ఏ. వినాయక రాజు, టంగుటూరు ఏవి నరసరాజు, ఏలూరు వెంకట కృష్ణా రావు, యూనియన్ మెంబర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేతనకొండలో ఇంటింటికి జనసేన ప్రచారం



**కేతనకొండ, (జనస్వరం) :** ఇబ్రహీంపట్నం కేతనకొండ గ్రామంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ గాంధీ జనసేన ఇంటింటికి జనసేన కార్యక్రమం మొదలు పెట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి వీధిలో అక్కల గాంధీకి అశేష ప్రజానీకంతో ఘనస్వాగతం లభించింది. జనసేన అధికారంలోకి వస్తే పేదవారికి జనసేన అందించబోయే పథకాల గురించి వివరించారు. అనంతరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు పోలిశెట్టి తేజ, జనసేన పార్టీ నాయకులు నాగబాబు, హనుమంతరావు, వెంకటస్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సరైన ప్రదేశాలలో ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

### చిత్తూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత

**మదనపల్లె, (జనస్వరం) :** ప్రతి పేదవానికి సొంతింటి కల తీర్చడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వాలు ఇళ్ళు మంజూరు చేస్తున్నాయి. మన ఆంధ్రప్రదేశ్ లో జగన్ సర్కార్ ఘనంగా జగనన్న కాలనీలు అంటూ కేవలం ఇళ్ళు కాదు ఊళ్లు నిర్మిస్తాం అని చెప్పిందని అనిత తెలిపారు. వాస్తవంలోకి వస్తే ఊరికి దూరంగా, చెరువుల పక్కన, స్మశానాలలో, కొండ గుట్టల్లో ఇళ్ళు మంజూరు చేయడంతో లబ్దిదారులు అయోమయంలో పడ్డారని వాపోయారు. అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి గ్రామ పరిధిలో చెరువుకు సమీపంలో, పుట్లూరు మండలంలో కొండగుట్టల్లో, ఉరవకొండ శివారులో స్మశానవాటికలో సుమారు 67,772 మందికి ఇళ్ల హడావిడిగా మంజూరు చేశారు. జగనన్న కాలనీలలో సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని చెప్పారు. రెండేళ్లలో ఒక్క సదుపాయం కూడా కల్పించలేదు. చిత్తశుద్ధితో ప్రజలకు మంచి చేయాలి గానీ ప్రచార ఆర్భాటం కోసం చేస్తే ఇలానే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన చోట ఇళ్ళు మంజూరు చేయాలని జనసేనపార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.



# జోరు వర్షంలోనూ ఆగని పవనన్న ప్రజాబాట

**- అపూర్వంగా ఆదరిస్తూ అధికార పార్టీకి బెదరక స్వేచ్ఛగా సమస్యలను చెప్తున్న ప్రజలు**

**- కేతంరెడ్డి వినోద్ రెడ్డికి హారతులిచ్చి విజయతిలకం దిద్దుతున్న మహిళలు**

**- ప్రజలందరి ఆశీస్సులతో కాబోయే సీఎం పవన్ కళ్యాణ్**

**- జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు (జనస్వరం) :** 53 రోజులుగా నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేన పార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న పవనన్న ప్రజాబాట 53వ రోజున జోరు వర్షంలోనూ ఆగకుండా కొనసాగింది. మూలాపేటలోని రామిరెడ్డి పేట ప్రాంతంలో పలు వీధులలో ప్రతి ఇంటికి తిరిగిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను విని అండగా ఉంటూ పరిష్కారం దిశగా పోరాడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ పవనన్న ప్రజాబాటకు నెల్లూరు సిటీ ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని అన్నారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్తుంటే ప్రజలు తమని సొంత బిడ్డలుగా ఆదరించి స్వాగతిస్తున్నారని తెలిపారు. అధికార వైసీపీ పార్టీకి ఏమాత్రం బెదరకుండా పలువురు తమ సమస్యలను విన్నవిస్తున్నారని, తమ పరిధిలో పూర్తి కాగల సమస్యలను తామే పరిష్కరిస్తామని, సంబంధిత సచివాలయ అధికారుల దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లి పరిష్కరింపజేస్తున్నామని, అక్కడా పరిష్కారం వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నామని వివరించారు. పలు ఇళ్ళలో కేతంరెడ్డి వినోద్ రెడ్డికి మహిళలు హారతులిచ్చి విజయతిలకం దిద్దారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూడా పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ప్రజలందరూ భావిస్తున్నారని, ఆ దిశగా ప్రజలకు అండగా ఉంటూ పవనన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునిగిపోయిన పంట పొలాలను పరిశీలన



**ఆమదాలవలస, (జనస్వరం) :** సరుబుజ్జిలి మండలం, చిన్నకగితపల్లి పంచాయతీ, బుడ్డివలస గ్రామంలో పంట పొలాలు మునిగిపోవడంతో అక్కడ రైతులు సమస్యలు తెలుసుకొని జనసేనపార్టీ ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జి పేడాడ రామ్మోహన్ రావు మాట్లాడుతూ రైతులను ఈ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. కొన్ని దశాబ్దాలుగా కుడి కాలువ 11 ఎల్ వరద నీరు వల్లన సుమారు 20 గ్రామాలు, 8 పంచాయితీలో రైతులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. మరి ముఖ్యంగా వీరభద్రపురం, బడ్డివలస, తురకపేట, సవలపురం, ఇసుకాల పాలెం, పెద్ద సవలపురం, పురుషోత్తం పురం, పాలవలస, పెద్ద వెంకటాపురం, ఇలా దాదాపు కొన్ని గ్రామాలు రైతులు బాగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని చేయవలసిన కనీసపు కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క తీసే పరిస్థితి కూడా లేకపోవడంతో స్వయంగా రైతులే ఆ పనిని చేయడంతో ప్రమాదానికి గురవుతున్నారని ప్రభుత్వం అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి రైతన్నకు అండగా ఉండాలి అని డిమాండ్ చేశారు.

## చిన్నారులకు విద్యను దూరం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం

### మత్స పుండరీకం



**పార్వతీపురం (జనస్వరం) :** కొన్ని గ్రామల్లో పాఠశాలలు శతాబ్దాలుగా, దశాబ్దాలుగా కొనసాగుతున్న పాఠశాలలను ఎత్తివేయాలని చూడడం అమానుషని వీరఘట్టం జనసేన నాయకులు మత్స పుండరీకం అన్నారు. ఆయన మాట్లా డుతూ ప్రాథమిక పాఠశాలను జడ్పీ స్కూల్లో విలీనం చేయడం ద్వారా 3,4,5 తరగతులు, ప్రాథమికోన్నత పాఠశాల 6,7,8 విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారు. విద్యార్థులను బడికి దూరం చేయటం అంటే విద్యకు దూరం చేయడమేనన్నారు. సొంత గ్రామాల్లో పాఠశాలలను మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో విలీనం చేయడం వలన ఇటు విద్యార్థులు, అటు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేదలు తమ పిల్లలను దూరప్రాంతాలకు పంపించాలంటే రవాణా ఖర్చులు అదనపు భారంగా మారనున్నాయి. అంతే కాకుండా దినసరి కూలి పని చేసుకునే తల్లిదండ్రులకు పిల్లలను స్కూలుకు తీసుకురావడం, తీసుకువెళ్లడం సమస్యగా మారుతుందని పుండరీకం అన్నారు. పాలకొండ నియోజకవర్గంలోని వివిధ గ్రామంలోని ప్రాథమిక, ప్రాథ మికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనం చేయటాని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంకి చీమ కొట్టినట్టు కూడా లేదని ఎద్దేవా చేసారు. విద్యను దూరం చేసే ఈ పాఠశాల విలీన విధానాన్ని ప్రభుత్వం వెంటనే స్వస్తి పలకాలి. లేనియె డల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జనసేన పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని మత్స పుండరీకం అన్నారు. ఈ కార్యక్రమంలో క్రియాశీ లక సభ్యత్వం సభ్యులు వాన కైలాష్, మంతిని వ్యాగ్రీష్ రావు, కంటు గణేష్ లు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించండి

### జనసేన నాయకులు మైఫోర్స్ మహేష్



**మదనపల్లి (జనస్వరం) :** దశాబ్దాలుగా మారుమూల ప్రాంతంలోని గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయనడానికి పోతబోలు పంచాయతీలోని గ్రామాలే ఉదాహరణ అని జనసేన పార్టీ నాయకులు మైఫోర్స్ మహేష్ అన్నారు. మదనపల్లె రూరల్ మండలం పోతబోలు పంచాయతీ పరిధిలోని కొంకివారిపల్లి, వలసమూల, మల్లయ్యగారిపల్లి, బయన్నగారిఇండ్లు రోడ్డు సౌకర్యం కల్పించాలని పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేసినారు. ఈ సందర్భంగా నేటికి రహదారి లేని గ్రామాలు వున్నాయనే విషయాన్ని గుర్తించాలని పంచాయతీ రాజ్ ఈఈకి విన్నవించారు. ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ 30 రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో ఆయా గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించి, రోడ్డు సౌకర్యానికి మీ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కనీస సౌకర్యాలలో ఒకటైన రోడ్డు సదుపాయం కోసం అధికారులు, పాలకుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోలేదని గ్రామస్థులు తాము చేపట్టిన జనం కోసమే జనసేన కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తమ దృష్టికి తెచ్చారని వివరించారు. రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ మురళీ కి వినతిపత్రం అందించమని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాల దుస్థితిని పాలకులు పట్టించుకోకుండా వున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ నాలుగు గ్రామాలకు రోడ్డు సాధించే వరకు జనసేన పార్టీ పోరాటం చేస్తుందని ప్రకటించారు. అందులో భాగంగా నెల రోజులలో రోడ్డు పనులు ప్రారంబించాలని పంచాయతీ రాజ్ ఈఈని కోరామని, లేని పక్షంలో గ్రామస్థులతో కలిసి నిరాహారదీక్ష చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అమరనారాయణ, మల్లిక, సిద్దయ్య, శోభ, రూపా పాల్గొన్నారు.

## జనసైనికుడికి ఆర్థిక సాయం

**పాయకరావుపేట (జనస్వరం) :** చీడికాడ మండలంలో చుక్కపల్లి గ్రామంలో యాక్సిడెంట్ కారణంగా పెంటకోట రమణకు కాలు విరిగింది. చుక్కపల్లి జనసేన పార్టీ సీనియర్ నాయకులు మజ్జి కృష్ణ ఆధ్వర్యంలో మాడుగుల నియోజకవర్గ యువ నాయకులు రాయపురెడ్డి కృష్ణ చేతుల మీదుగా 13000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. చిడికాడ మండల సీనియర్ నాయకులు జీవి మూర్తి, మూర్రీశ్వరరావు, బోయపాటి ప్రసాద్, గుమ్మడి సంతోష్ బలరాం అర్జున్ ఇతర మండల, నియోజకవర్గ జనసైనికులు పాల్గొన్నారు.



## విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న జగన్ రెడ్డి

### అనంత జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి



**అనంతపురం (జనస్వరం) :** నాడు.. నేడు పేరుతో ప్రభుత్వం కేవలం పబ్లిసిటీ చేసుకుంటూ క్షేత్రస్థాయిలో మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ వేల కోట్లు ప్రకటనల పేరుతో ప్రజా ధనాన్ని దుర్యోగం చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతూ వచ్చే ఎన్నికల్లో మరల ఎలా గెలవాలని దురాలోచనతో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సిగ్గుచేటన్నారు. స్కూల్లో విలీనం అశ్శాస్త్రీయంగా చేయడం వల్ల, బడులకు వెళ్లే పిల్లలు నాన ఇబ్బందులు పడుతున్నారు. సరైన వసతులు సదుపాయాలు కల్పించకుండా విలీనం చేయడం వల్ల పిల్లలతోపాటు ఉపాధ్యాయులు కూడా సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో ప్రాథమిక స్కూల్ల లీనం వల్ల చిన్న పిల్లలు, తల్లిదండ్రులు స్కూల్లో దూరం పెరిగి%ా%. సరైన ట్రాన్స్పోర్ట్ వసతులు లేకపోవడం వల్ల గ్రామస్థాయిలో ప్రాథమిక విద్యార్థులు ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల అభిప్రాయాలకు, ఆలోచనలకు వ్యతిరేకంగా ఆశాస్త్రీయమైన నిర్ణయాలు తీసుకుని ప్రజా వ్యతిరేకతకు గురవుతావుంది ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు... ప్రజల ఆలోచనలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుని ప్రజా ఆగ్రహానికి గురి కావద్దని హెచ్చరిస్తున్నామన్నారు.

## 10వ రోజుకు సేవ్ ధర్మవరం



**ధర్మవరం (జనస్వరం) :** నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేవ్ ధర్మవరం కార్యక్రమం 10వ రోజు 13 వ వార్డ్ యాదవ వీధిలో నిర్వహించారు. భవన, మైనారిటీ, చేనేత కార్మికుల కష్టాలను, రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలు అదేవిధంగా వివిధ రంగాలకు సంబంధించిన ప్రజల కష్టాలను తెలుసుకొని ఇవన్నీ తప్పకుండా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల బిజేపి నాయకులపై జరిగిన దాడిలో గాయపడిన డిష్ రాజుని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తొండమల బాబు, నాయక్, లక్ష్మి పతి, జబి, అఖిల్, అరుణ్, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, మండల కన్వీనర్స్ డీ.నాగ సుధాకర్ రెడ్డి, పూర్రం శెట్టి రవి, చంద్రబాబు నాయుడు, మెరియల లక్ష్మీనారాయణ, జయరామ్ రెడ్డి, పేరూరు శ్రీనివాసులు, కోటికి రామాంజి, బండ్ల చంద్రశేఖర్, నీలురు లక్ష్మీనారాయణ, శివశంకర్, గంగాధ,ర్ పట్టణ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతసాగరంలో ఆత్మీయ సమావేశం



**ఆత్మకూరు (జనస్వరం) :** అనంతసాగరం మండలం జన సేన పార్టీ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం చేసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలు కన్నా అనంత సాగరం మండలంలో సుమారు వందకు పైచిలుకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నిర్వహించారు. గత నెల 10, 11, 12, తేదీన క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేయాల్సిన కొన్ని కారణాల వల్ల ఆలస్యమైయిందని తెలిపారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలోనే ఏ పార్టీ చేయని విధంగా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్న వ్యక్తికి ఐదు లక్షల ప్రమాద బీమా పాలసీ పెట్టడం గర్వకారణం అన్నారు. ప్రమాదవశాత్తు ఆ వ్యక్తిచనిపోతే ఆ కుటుంబ సభ్యులకు ఆదుకోవడానికి మంచి ఆలోచనతో పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనతో చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ సైఫ్యూల్లా, అనంతసాగర్ మండలం జనసేన పార్టీ నాయకులు షేక్ జావేద్, పటాన్ ఖాదర్ బాషా, కార్యదర్శి ఎం. పెంచలయ్య సంయుక్త కార్యదర్శి షేక్ ఖాజా మస్తాన్, క్రియాశీల సభ్యత్వం తీసుకున్న జనసైనికులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి "గాదె" కృషి ఎనలేనిది



**గుంటూరు, (జనస్వరం) :** గుంటూరు జిల్లాలో జనసేన పార్టీ పేరు బలంగా వినిపిస్తుంది అంటే ముమ్మాటికీ అది గాదె వెంకటేశ్వరరావు కష్టమే అని చెప్పుకోవాలి. అధ్యక్షునిగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న ఆయనను నగర కార్యదర్శు లు సూదా నాగరాజు, తోట కార్తీక్, పావులూరి కోటేశ్వరరావు, బండారు రవీంద్ర, తిరుమలశెట్టి కిట్టు, పుల్లంశెట్టి ఉదయ్, పులిగడ్డ గోపి ఘనంగా సన్మానించారు. అనంతరం బండారు రవీంద్ర మాట్లాడుతూ అధికార పక్షం వారు,ప్రతిపక్షం వారు పవన్ కళ్యాణ్ మీద చేసే విమర్శలు ఘాటుగా తిప్పి కొడుతూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఇరు పక్షాలపై తీవ్రంగా తనదైన శైలిలో ధీటుగా స్పందిస్తూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నటువంటి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేసారు.

# జనసైనికుడికి ఆర్థిక సాయం

**రాజోలు, (జనస్వరం) :** రాజోలు నియోజకవర్గం, బట్టేలంక గ్రామానికి చెందిన బోనం రాజేష్ అనే జనసైనికుడు మొన్న ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి పడి తీవ్రగాయాల పాలయ్యాడు. ప్రస్తుతం కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో అతనికి అండగా నిలబడాలనే ఉద్దేశంతో జనసేన పార్టీ రాజోలు జనసేన ఎంపీటీసీ దార్ల కుమారి లక్ష్మి వైద్య ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని రాజోలు జనసేన పార్టీ పెద్దలు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ దిరిశాల బాలాజీ,



రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీను, మల్కిపురం ఎంపీపీ సత్యవాణి గారి చేతుల మీదుగా అతని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజోలు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# నీటి సరఫరా చేయాలి




**ఎమ్మిగనూరు, (జనస్వరం) :** జనసేనపార్టీ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్ రాష్ట్ర చేనేత వికాస్ రాష్ట్ర కార్యదర్శి కాసా రవి ప్రకాష్‌లు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో రెండు పూటలా నీటి సరఫరా జరిగే విధంగా మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. రోజు విడిచి రోజు కొళాయిలు వస్తున్నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతున్నా మునిసిపల్ అధికారులు పటించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. డైలీ నీటి సరఫరాకు ఎంత సమయం పడుతుందో స్పష్టమైన సమాచారం ప్రజానీకానికి ఇవ్వడం లేదని వారు ఆరోపించారు. అలాగే ఏవార్డులో ఏ సమయానికి నీళ్లు వస్తాయో ఒక స్పష్టత ఇస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని అదేవిధంగా అధికారులు పక్కా ప్రణాళికతో ఎమ్మిగనూరు పట్టణంలో ఉండే ప్రతి వార్డుకి రెండు పూటలా నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షబ్బీర్ రమేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గంలో KNOW MY CONSTITUENCY



**శ్రీకాళహస్తి, (జనస్వరం) :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార దిశగా, పార్టీ బలోపేతం దిశగా నియో జకవర్గ ఇంఛార్జ్ వినుత కోటా ప్రారంభించిన KNOW MY CONSTITUENCY కార్యక్రమంలో భాగంగా ఈరోజు రేణిగుంట పట్టణంలోని జ్యోతి నగర్ కాలనీలో పర్యటించి ఇంటిటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. జ్యోతి నగర్ కాలనీలో సమస్యలు ప్రధానంగా డ్రైనేజీ కాలువలు లేనందున కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నామని, స్ట్రీట్ లైట్లు లేవు, పారిశుధ్యం సమస్య, నిత్యావసర వస్తువుల ధరల పెంపు తదితర సమస్యలను కాలనీ వాసులు వినుతకి తెలియజేశారు. సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం కొరకు జనసేన పార్టీ కృషి చేస్తుందని వినుత ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు మునికుమార్ రెడ్డి, నాయకులు త్యాగరాజులు, పార్థసారథి, భాగ్య లక్ష్మి, ఉమా మహేశ్వరి, జ్యోతి, నితీష్ కుమార్, చందు చౌదరి, గిరీష్, సిద్ధూ, సోము, జనసైనికులు పాల్గొన్నారు.




జనస్వరం
అక్షరమే ఆయుధం
www.janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తపత్రిక (వార సంచిక) నందు మీ వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటన లను మన వార్తా పత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా..? మీ సమ స్యలను మా పత్రికలో విన్నవించుకోవాలని అనుకుంటున్నారా..? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ కింది వాటిని పంపించండి

వాట్సాప్ / టెలిగ్రామ్ - 9642067900

జీ మెయిల్ - janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్ సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తా ప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా, చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము..

phone pe / google pay

UPI id : janaswaram@ybl